PRABHATA SURYA
ప్రభాత సూర్య
తెలుగు దిన పత్రిక
www.suryaa.news
వేల రూ.5/ - పేజీలు : 8 బుధవారం 15 అక్టోబర్ 2025 సంపుటి: 01, సంచిక : 79
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## ప్రత్యక్ష పన్నుల నికర వసూళ్లు రూ. 11.89 లక్షల కోట్లు

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అక్టోబర్ 12 వరకు ప్రత్యక్ష పన్నుల నికర వసూళ్లు 6.33 శాతం వృద్ధితో రూ.11.89 లక్షల కోట్లకు చేరాయి. ఈ మేరకు ఆదాయపు పన్ను శాఖ గణాంకాలు విడుదల చేసింది. కార్పొరేట్ పన్ను వసూళ్లు పెరగడం, రిఫండ్‌లు నెమ్మదించడం ఇందుకు నేపథ్యం. స్థూలంగా చూస్తే ప్రత్యక్ష పన్ను వసూళ్లు(రిఫండ్‌లకు ముందు) రూ. 13.92 లక్షల కోట్లుగా ఉన్నాయి. గత సంవత్సరం ఇదే కాలంలో రూ. 13.60 లక్షల కోట్లుగా ఉన్నాయి. జారీ చేయబడిన వాపసులు రూ. 2.03 లక్షల కోట్లకు తగ్గాయి, ఇది 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ. 2.41 లక్షల కోట్లతో పోలిస్తే దాదాపు 16 శాతం క్షీణత.

విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news



# ఐజీ ఆత్మహత్య కేసులో ట్విస్ట్

- ఆయనపై అవినీతి ఆరోపణలు చేస్తూ ఓ ఏఎస్ఐ ఆత్మహత్య
- పూరన్ సన్నిహిత కానిస్టేబుల్ సుశీల్‌ను అరెస్టు చేసింది ఇతడే
- హరియాణా డీజీపీ శత్రుజీత్‌ను సెలవుపై పంపిన ప్రభుత్వం
- తాత్కాలిక డీజీపీగా ఓపీ సింగ్‌కు బాధ్యతలు
- పూరన్‌కుమార్ కుటుంబాన్ని పరామర్శించిన రాహుల్‌గాంధీ

6లో

# ఎన్‌వోసీ ఇంజనీర్లపై బదిలీ వేటు

- రాజధానిలో చెరువులు, కుంటల్లో నిర్మాణాలకు అడ్డగోలుగా అనుమతులిచ్చిన వారిపై కొరడా
- హైదరాబాద్ నుంచి ఇతర జిల్లాలకు 51 మంది బదిలీ
- వర్కింగ్ అరేంజ్‌మెంట్ పేరుతో పంపించిన ప్రభుత్వం
- వారి స్థానాల్లో జిల్లాల నుంచి 55 మంది ఓడీపై రాక
- నీటిపారుదల శాఖ సంచలన నిర్ణయం



హైదరాబాద్

హైదరాబాద్, శివారు ప్రాంతాల్లో చెరువులు, కుంటలు, కాల్వల్లో నిర్మాణాలకు నిరభ్యంతర పత్రాలు (ఎన్‌వోసీలు) జారీ చేసే అడ్డగోలు దందాకు బ్రేక్ వేసే దిశగా ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. అసిస్టెంట్ ఇంజనీర్(ఏఈ) నుంచి చీఫ్ ఇంజనీర్(సీఈ) దాకా భారీగా ముడుపులు తీసుకుంటూ ఎన్‌వోసీలు జారీ చేస్తున్నట్లు ఫిర్యాదులు రావడంతో ఏకంగా 51 మంది ఇంజనీర్లపై బదిలీ వేటు వేసింది. నీటిపారుదల శాఖ చరిత్రలోనే తొలిసారిగా వర్కింగ్ అరేంజ్‌మెంట్ పేరుతో - మిగతా2లో






# 20 ప్రాణాలు బుగ్గిపాలు

- బస్సు ప్రమాదంలో సజీవదహనమైన ప్రయాణికులు
- మరో 16 మందికి తీవ్ర గాయాలు
- రాజస్థాన్‌లోని జైసల్మేర్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం
- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ప్రధాని
- తలో రెండు లక్షల ఎక్స్‌గ్రేషియా విడుదల

6





# జూబ్లీహిల్స్ ఓట్ చోరీపై నేడు హైకోర్టుకు

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడి
- ఓట్‌చోరీపై రాహుల్ గాంధీ స్పందించాలి
- కాంగ్రెస్ అభ్యర్థి తమ్ముడికే మూడు ఓట్లు ఉన్నాయి
- ఉప ఎన్నికలో ఏకంగా 23 వేల ఓట్లు ఎలా పెరిగాయని నిలదీత

వివరాలు 2లో..

# వైద్య కళాశాలల నిర్మాణానికి రూ.500 కోట్లు!





- తక్షణమే నిధులు విడుదల చేస్తాం
- ఇకనుంచి ప్రతి నెలా రూ.340 కోట్లు
- వైద్యశాఖ సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి
- నేడు హనుమకొండకు ముఖ్యమంత్రి

హైదరాబాద్

రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య, నర్సింగ్ కళాశాలల నిర్మాణం కోసం తక్షణమే రూ.500 కోట్లు విడుదల చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. ఒకట్రెండు రోజుల్లోనే నిధులు విడుదలవుతాయన్నారు. వైద్య కళాశాలలు, ఆస్పత్రుల నిర్మాణం తదితర అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి, వైద్యఆరోగ్యశాఖ మంత్రి రాజనర్సింహాలు మంగళవారం ఆ శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. బిల్లుల పెండింగ్ కారణంగా వైద్య కళాశాలల నిర్మాణంలో తీవ్ర జాప్యం నెలకొన్న సంగతి తెలిసిందే. దీనిపై ప్రభుత్వం దృష్టిసారించింది. ఇకపై ప్రతినెలా వైద్య, నర్సింగ్ ఆస్పత్రుల నిర్మాణం కోసం రూ.340 కోట్లు క్రమం తప్పకుండా విడుదల చేస్తామని సీఎం హామీ ఇచ్చినట్లు వైద్యవర్గాలు తెలిపాయి. - మిగతా2లో


# మీ అభివృద్ధిలో భారత్ విశ్వసనీయ భాగస్వామి



- మంగోలియా అధ్యక్షుడు ఖురెల్‌సుఖ్ ఉఖ్నాతో ప్రధాని మోదీ వ్యాఖ్య
- ఇరువురు నేతల మధ్య కొనసాగిన ద్వైపాక్షిక చర్చలు
- మంగోలియా పౌరులకు ఉచితంగా ఈ-వీసాలిస్తామన్న మోదీ

6

# ఆర్ఆర్ఆర్ నం.161ఏఏ





- రీజినల్ రింగురోడ్డు ఉత్తర భాగానికి కేటాయింపు?
- ఆ భాగానికి కీలక ప్రాజెక్ట్ అప్రైజల్ అండ్ స్క్రూటినీ కమిటీ క్లియరెన్స్
- నవంబరులో తెరుచుకోనున్న టెండర్లు
- ఆ వెంటనే నిర్మాణ పనులకు శ్రీకారం

హైదరాబాద్

రీజినల్ రింగురోడ్డు (ట్రిపుల్ ఆర్) ఉత్తర భాగానికి సంబంధించి కీలక పురోగతి చోటుచేసుకుంది. ఎన్‌హెచ్‌ఏఐ ప్రాజెక్ట్ అప్రైజల్ అండ్ టెక్నికల్ స్క్రూటినీ కమిటీ (పీఏటీఎస్‌సీ) ఆమోదించింది. ఇది ప్రధాన జాతీయ రహదారి ప్రాజెక్టులకు సంబంధించిన సాంకేతిక, ఆర్థిక సంబంధమైన సాధ్యాసాధ్యాలను అంచనా వేసి పరిశీలించి లోపాలను ఎత్తిచూపి వాటిని సరిదిద్దిన తర్వాత ఆమోదముద్ర వేస్తుంది. దాని ఆమోదం తర్వాతనే కీలక పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ అప్రైజల్ కమిటీ (పీపీపీఏసీ) ఆమోదముద్ర లభిస్తుంది. దానికి కేంద్ర కేబినెట్ ఆర్థిక వ్యవహారాల - మిగతా2లో



# సాదాబైనామాకు విచారణే ప్రామాణికం!

- భూభారతి చట్టం కింద నోటీసుల జారీ..
- క్రమబద్ధీకరణకు వేగంగా ప్రక్రియ.. అక్కడక్కడా అభ్యంతరాలు

# రాష్ట్ర ప్రభుత్వం దర్యాప్తు చేయకుంటే మీరే విచారణ చేపడతారా



- రాష్ట్రం హక్కును లాగేసుకుంటారా?
- మరి సమాఖ్యవాదం మాటేమిటి?
- తమిళనాడు లిక్కర్ లైసెన్సుల కేసులో ఈడీని నిలదీసిన సుప్రీంకోర్టు
- దర్యాప్తుపై స్టే పొడిగింపు

# బీసీల హక్కులు రాజకీయ లెక్కలకు బలి!

మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి- గోదా మల్లికార్జున్ గౌడ్

**హైదరాబాద్, అక్టోబర్ 14( ప్రభాత సూర్య ):** ప్రజాస్వామ్యం అంటే అందరికి సమాన హక్కులు కానీ, అది లెక్కల ఆటగా మారిందా? తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల వేళ, బీసీ రిజర్వేషన్ అంశం మళ్లీ చర్చలకు కేంద్రంగా మారింది. స్థానిక సంస్థల్లో బిసి లకు 42 రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 9 పై హైకోర్టు తాత్కాలికంగా ఇచ్చిన స్టే, రాష్ట్ర రాజకీయలను కుదిపేస్తోంది. కానీ అసలు ప్రశ్న ఇది కేవలం చట్టపరమైన సమస్యనా? లేదా రాజకీయ లెక్కల కారణంగా ప్రజాస్వామ్యానికి పడిన దెబ్బనా అనేది తేలాల్సివుంది హక్కుల కోసం చట్టంపై పోరాటం బీసీలు రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్నా, అధికార వ్యవస్థల్లో వారి వాటా తక్కువ. గ్రామ పంచాయతీలు, మండల పరిషత్తులు, జిల్లా పరిషత్తుల్లో బీసీల ప్రాతినిధ్యం తగ్గిపోవడం కేవలం సీట్లు తగ్గడమే కాదు, సామాజిక న్యాయంలో కూడా వెనుకబాటుకు గురి అవుతుంది. ప్రతీ ఎన్నికల్లో "బీసీలకు న్యాయం చేస్తాం" అని చెప్పే రాజకీయ నేతలు, పార్టీలు ఎన్నికల తర్వాత మౌనం పాటించడం సర్వసాధారణంగా మారింది. బిసి లను కేవలం ఓటు బ్యాంకుగా చూడడం అనేది పరిపాటిగా మారింది ఇదే నిర్లక్ష్యం హైకోర్టు తీర్పుకి దారి తీసింది. చట్టం కాదు చిత్తశుద్ధి లోపం ప్రధాన కారణం ప్రభుత్వం హైకోర్టు స్టేను చట్టపరమైన అడ్డంకిగా చూపుతుంటే, ప్రతిపక్షాలు "ప్రభుత్వ నిర్లక్ష్యం ఫలితం" అని వాదిస్తున్నాయి. వాస్తవానికి సమస్య చట్టంలో కాదు, దాని అమలులో పారదర్శకత లేకపోవడంలో ఉంది. లి బీసీ జనాభా లెక్కలు స్పష్టంగా లేకపోవడం లి వర్గీకరణ పూర్తికాకపోవడం లి సుప్రీంకోర్టు విధించిన 50% రిజర్వేషన్ పరిమితి ఉల్లంఘన జరగడం లాంటి ఈ లోపాలే హైకోర్టు స్టేకు కారణమయ్యాయి. రిజర్వేషన్ ఓటు బ్యాంక్ కోసం కాదు, సమానత్వం కోసం రిజర్వేషన్ రాజకీయ ప్రయోజనం కోసం కాదు, సామాజిక న్యాయం కోసం ఉద్దేశించిన విధానం. దశాబ్దాలుగా వెనుకబడిన వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడం దాని సారాంశం. కానీ రాజకీయ వ్యవస్థ దాన్ని ఓటు లెక్కలుగా మార్చేసింది. ఎవరిగా సంతోషపరిచి గెలవాలి అనే లెక్కలే ప్రస్తుత రాజకీయాల్లో నడుస్తున్నాయి. ఇది కేవలం బీసీల సమస్య కాదు, ఇది ప్రజాస్వామ్య విలువల క్షీణతకు సంకేతం. లిహైకోర్టు తీర్పు హెచ్చరిక మాత్రమే కాదు, గుణపాఠం హైకోర్టు ఇచ్చిన స్టే కేవలం చట్టపరమైన నిర్ణయం కాదు, ప్రజాస్వామ్య వ్యవస్థలకు ఇచ్చిన హెచ్చరిక. "సమాజానికి సంబంధించిన నిర్ణయాలు సరైన డేటా, సాక్ష్యాలతో ఉండాలి" అని తీర్పు స్పష్టం చేసింది. బీసీ జనగణన లేకుండా రిజర్వేషన్‌కి న్యాయం జరగదు. రాష్ట్రం మాత్రమే కాదు, కేంద్రం కూడా ఓబీసీ జనగణనపై నిర్లక్ష్యం చూపకూడదు. ఇంకా ఎంతకాలం? స్థానిక సంస్థల ఎన్నికలు, ప్రజలు పాలనలో నేరుగా పడటం గ్రామాల్లో అభివృద్ధికి అడ్డంకి. ఇది బీసీలకే కాదు, మొత్తం ప్రజాస్వామ్యానికి వెనుకడుగు. హక్కుల కోసం కోర్టు మెట్లు ఎక్కే పరిస్థితి రావడం మన వ్యవస్థ లోపాలను బహిర్గతం చేస్తోంది. ప్రజాస్వామ్యం బలపడాలంటే హక్కులు ఇవ్వడం కాదు, అవి నిజంగా అమలవ్వాలి. హైకోర్టు స్టే తాత్కాలికమైనదే కానీ, మనకు శాశ్వత పాఠం చెబుతోంది:



హక్కులు రాజకీయ లెక్కల క్షేత్రం కాకుండా, నిజమైన సామాజిక న్యాయానికి ఆధారంగా ఉండాలి. బీసీలు ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకోవాలి బీసీ హక్కులు ఎవరి దయతో రావు. అవి చట్టపరమైన నిర్ణయాలు, ప్రజా చైతన్యం, రాజకీయ నిష్టతోనే సాధ్యమవుతాయి. రాజకీయాలు ఓటు లెక్కల నుంచి బయటకు వచ్చి, సమానత్వం వైపు నడవాలి. బీసీలు తమ హక్కులను అడగడమే కాకుండా, "ఇది మా ప్రజాస్వామ్య హక్కు" అని ధైర్యంగా ప్రకటించగలగాలి. ఎన్నికల్లో బీసీలు విచక్షణతో వ్యవహరించి తమ భవిష్యత్తుకే ఓటు వేస్తే, సమానత్వం, సమాన న్యాయం, సామాజిక అభివృద్ధి సాధ్యపడుతుంది.

# ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**చౌటుప్పల్. అక్టోబర్ 14. ప్రభాత సూర్య :** నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాతృమూర్తి దొంతి కాంతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. మంగళవారం మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హనుమకొండ పట్టణంలోని దొంతి మాధవరెడ్డి నివాసానికి వెళ్లి దొంతికాంతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరితోపాటు చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, కాంగ్రెస్ నాయకులు సుర్వి నరసింహ గౌడ్, బోయ దేవేందర్,



బత్తుల విప్లవ కుమార్ గౌడ్, కొయ్యడ సైదులు గౌడ్,



మొగుదాల రమేష్ గౌడ్, పెద్దగోని రమేష్ గౌడ్, వీరమల్ల సత్తయ్య, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# వారానికి మూడు సదరం క్యాంపులు

: పి ప్రావిణ్య, జిల్లా కలెక్టర్.

ప్రతి క్యాంపులో 100 మందికి వైద్య పరీక్షలు.

సదరం క్యాంపులు ఎకో ఫ్రెండ్లీ విధానం లో నిర్వహించాలి

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 14 :** సదరం క్యాంపులు వారానికి మూడు రోజులు ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా ఆసుపత్రి లో ఏర్పాటుచేసిన సదరం క్యాంపును జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆకస్మికంగా సందర్శించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ప్రతి వారానికి మూడు సార్లు సదరం క్యాంపు ఏర్పాటు చేసి ప్రతిరోజు 100 మందికి సదరం క్యాంపులో వైద్య పరీక్షలు నిర్వహించి ఆన్లైన్ లో నమోదుచేసి ధ్రువపత్రాలను అందించడం జరుగుతుందని తెలిపారు . సదరం క్యాంప్ కు వచ్చే వికలాంగులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. వికలాంగుల సదరం క్యాంపులు ఎకో ఫ్రెండ్లీ విధానంలో నిర్వహించాలని తెలిపారు. సదరం క్యాంపులో పాల్గొనడానికి ఇప్పటివరకు 1249 మంది ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు తెలిపారు. ఈ నెలలో 14,16,18 21, 23, 25,28,30 తేదీల్లో సదరం క్యాంప్ ఏర్పాటు చేయనున్నట్లు ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఇంకా క్యాంపులు ఏర్పాటుచేసి పెండెన్సు ని పూర్తీ చేయడం జరుగుతుందని తెలిపారు . ఇంకా పెండింగ్‌లో ఉన్న




అభ్యర్థులందరికీ సదరం సేవలు అందించేలా క్యాంపులు ఏర్పాటు చేసి, పూర్తిచేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పిడి డిఆర్డిఓ జ్యోతి ,డి దెబ్ల్యూ ఓ లలితా కుమారి . డి ఏం హెచ్ ఓ నాగనిర్మల , జి జి హెచ్ సూపరింటెండెంట్ మురళీకృష్ణ ,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాలలో క్రీడా మైదానం ఏర్పాటు కు కృషి

: పి ప్రావీణ్య, జిల్లా కలెక్టర్.

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 14 :** సంగారెడ్డి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో క్రీడ మైదానం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య ఆదేశించారు . కళాశాల ప్రాంగణంలో ఆధునిక సౌకర్యాలతో కూడిన క్రీడా మైదానం (స్పోర్ట్స్ గ్రౌండ్) ఏర్పాటు కు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ శాఖ అధికారులకు సూచించారు . మంగళవారం సంగారెడ్డి ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రాంగణంలో పర్యటించారు . ఆర్ అండ్ బి (రోడ్స్ అండ్ బిల్డింగ్స్) ఇంజనీరింగ్ అధికారులు, జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి (డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ) జి జి హెచ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు కలిసి కళాశాల ప్రాంగణంలో స్పోర్ట్స్ గ్రౌండ్ ఏర్పాటు కొరకు అవసరమైన స్థలం సర్దుబాటు మార్గాలపై సమీక్షించారు. కళాశాల విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించేలా ప్రోత్సహించేందుకు ఆధునిక సౌకర్యాలతో కూడిన క్రీడా మైదానం ఏర్పాటు చేయడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. విద్యార్థులు పాఠ్యాంశాలతో పాటు క్రీడల్లో పాల్గొనడం వల్ల మానసిక వికాసం, పెంపొందుతుందని తెలిపారు. మెడికల్ కళాశాలలో ఏర్పాటు చేయనున్న క్రీడా ప్రాంగణంలో క్రికెట్ ప్రాక్టీసింగ్ నెట్ కోర్టులు , వాలీబాల్ కోర్ట్ , త్రోబాల్ కోర్టు, బాస్కెట్‌బాల్ కోర్ట్ బ్యాడ్మింటన్ , వంటి క్రీడలకు అనువైన మల్టీపర్పస్ ప్లే గ్రౌండ్



రూపకల్పన చేయాలని జిల్లా క్రీడా అధికారి ఖాసీం భేగ్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నర్సింలు , రవికుమార్ ,జి జి హెచ్ ఈ ఈ శ్రీనివాస్ రెడ్డి , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

-బిజెపి నాయకుడు తంగెల్ల వెంకటేష్



**చౌటుప్పల్. అక్టోబర్ 14. ప్రభాత సూర్య :**అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బిజెపి నాయకుడు తంగెళ్ల వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం మందోళ్లగూడెం గ్రామపంచాయతీ పరిధిలో అకాల వర్షాలతో దెబ్బతిన్న పంట పొలాలను స్థానిక బీజేపీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా నష్టపోయిన రైతులతో మాట్లాడి వివరాల తెలుసుకున్నారు. నష్టపోయిన రైతులకు ఎకరానికి 20వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి బూత్ అధ్యక్షుడు నెట్టు అంజయ్య, నాయకులు పరకాల జగదీష్ గౌడ్, యాట సత్తయ్య, పగిళ్ల అంజిరెడ్డి, రైతులు కాటం యాదయ్య, కాటం గోరయ్య, గంగాదేవి నరసింహ, కాటం స్వామి, మంద చంద్రశేఖర్ కొండ బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



**గట్టుప్పల్ : ప్రభాతసూర్య 14** ఇటీవల అప్పుల బాధ తాళలేక ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న చేనేత కార్మికురాలు అప్పం యాదమ్మ కుటుంబాన్ని తెలంగాణ ప్రాంత పద్మశాలి మహిళా విభాగం అధ్యక్షురాలు గుంటక రూప సదాశివ్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె యాదమ్మ కుటుంబానికి రూ.10,000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో చిన్న కోట్ల సప్నా రాజ్, నోముల రేఖ, మదూర్ శశికళ, ఆడెపు శాంతి, అలాగే తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు గుర్రం శ్రవణ్ కుమార్, ఎల్ బీ నగర్ పద్మశాలి సంఘం సర్కిల్ మీడియా కన్వీనర్ ఏలే మహేష్ నేత పద్మశాలి సంఘం అధ్యక్షుడు నామని జగన్నాథం తిరందాసు రాములు నామని బుచ్చయ్య చెరుపల్లి సత్తయ్య ఇడం వెంకటేశం జిల్లా మారయ్య చెరుపల్లి ఆంజనేయులు పున్న కిషోర్ చిలుకూరి అంజయ్య వరకాల అశోక్ విడం గణేష్ తదితరులు పాల్గొన్నారు

## యాదగిరిగుట్టలో కార్తీక మహోత్సవాలకు భారీ ఏర్పాట్లు

దేవాలయ ఏర్పాట్లను పరిశించిన ఈవో.జి. రవి

**యాదగిరిగుట్ట, అక్టోబర్ 14( ప్రభాత సూర్య ) :** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి దేవస్థానంలో ఈ నెల 22వ తేదీ నుంచి నవంబర్ 20వ తేదీ వరకు కార్తీక మాహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ ఈఓ జి.రవి తెలిపారు. మంగళవారం యాదగిరిగుట్ట దేవస్థానంతో పాటు కొండ కింద వ్రత మండపాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీకమాసంలో అధిక సంఖ్యలో భక్తులు రానున్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని విధాలుగా ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకు రావాలని ఇంజినీరింగ్, శానిటేషన్, వ్రత మండపం, రిసెప్షన్, గోదాం, పరిపాలన, భద్రతా సిబ్బంది, పాతగుట్ట, ప్రసాద విక్రయం, ప్రచార శాఖ, లీజెస్, ఆన్లైన్ విభాగాలకు ఆయన పలు సూచనలు చేశారు. సత్యనారాయణ స్వామి వ్రత మండపంలోని హాల్ 1, 2 లలో రోటేషన్ పద్దతిన 6 బ్యాచ్ లుగా సత్యనారాయణస్వామి వ్రతాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి బ్యాచ్ ఉదయం 7 గంటలకు ప్రారంభమై చివరి 6వ బ్యాచ్ సాయంత్రం 6 గంటలకు ముగుస్తుందన్నారు. నవంబర్ 5వ తేదీన కార్తీక పౌర్ణమి సందర్భంగా 8 బ్యాచ్ లుగా వ్రతాలు జరుగనున్నట్లు చెప్పారు. ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు వ్రతాలు కొనసాగుతాయన్నారు. పాతగుట్ట ఆలయంలో నాలుగు బ్యాచ్ లు, కార్తీకపౌర్ణమి రోజున 6 బ్యాచ్ లు వ్రతాలు నిర్వహిస్తామన్నారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా నవంబర్ 5వ తేదీన ప్రధానాలయంతో పాటు అనుబంధ పర్వత వర్దనీ సమేత రామలింగేశ్వర స్వామివారి ఆలయంలో ఆకాశ దీపారాధన కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు... కార్తీకమాసాంతం వరకు ప్రతి ఆదివారాలలో వెయ్యి మందికి ఉచిత అన్నప్రసాదం ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో క్షేత్ర పాలకుడికి ఘన పూజలు



**యాదగిరిగుట్ట, అక్టోబర్ 14( ప్రభాత సూర్య)** శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి సన్నిధిలో మంగళవారం రోజు క్షేత్ర పాలకుడైన శ్రీ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విష్ణు పుష్కరిణి ఆవరణలో గల ఆంజనేయ స్వామికి అర్చక బృందం వారు మన్య సూక్త పారాయణముతో అభిషేకం నిర్వహించారు. సింధూరంతో అలంకరించిన స్వామివారికి వివిధ రకాల సుగంధం వెదజల్లే ద్రవ్యాల పూలమాలలతో అలంకరించి నాగవల్లి దలార్చన నిర్వహించారు. ఈ ఆకు పూజ కార్యక్రమం లో భక్తులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గాంధీ జన్మదిన సందర్భంగా ఈరోజు కొండాపూర్ ఏరియా ఆసుపత్రిలో రోగుల కు పండ్ల పంపిణీ..



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** నేడు ప్రియతమ నాయకులు ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ జన్మదిన సందర్భంగా ఉదయం 10 గంటలకు కొండాపూర్ ఏరియా హాస్పిటల్ లో పేషంట్లకు పండ్ల పంపిణీ కార్యక్రమం ను నిర్వహిస్తున్నాం అని ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, మీడియా మిత్రులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సంఘ సేవకులు , పార్టీ సీనియర్ నాయకులు బలరామ్ యాదవ్ ఈ సందర్భంగా తెలిపారు.

# బెస్ట్ అవైలబుల్ పాఠశాలల విద్యార్థుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

:పి ప్రావీణ్య, జిల్లా కలెక్టర్.

బెస్ట్ అవైలబుల్ పాఠశాలల విద్యార్థుల సంక్షేమంపై ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్.

**ప్రభుత్వ సూర్య సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 14:** బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో చదివే విద్యార్థుల సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ,గిరిజన సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నడుస్తున్న విద్యాసంస్థలు బెస్ట్ అవైలబుల్ పాఠశాలలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా నుండి కలెక్టర్ పి ప్రావీణ్య , సంక్షేమ శాఖల అధికారులు ఈ వీ.సీలో పాల్గొన్నారు. రాష్ట్రంలో బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సంక్షేమంపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ స్కీం కింద ఎంపిక చేసిన పాఠశాలలో చదివే షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు చెందిన విద్యార్థుల సంక్షేమంపై ఆయా జిల్లాల కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని, విద్యార్థులకు అందిస్తున్న బోధన, ఆరోగ్యం, మెనూ ప్రకారం భోజనం, ఇతర మౌలిక వసతుల అమలుపై పాఠశాలలను సందర్శించి పరిశీలించాలని తెలిపారు . వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్, అధికారులతో మాట్లాడారు జిల్లాలోని బెస్ట్ అవైలబుల్ పాఠశాలల విద్యార్థుల సంక్షేమం, సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి పాఠశాలలో సమగ్రమైన విధంగా ఉన్నారని నిర్ధారించుకోవాలని, సమస్యల పరిష్కారంపై పాఠశాల యాజమాన్యాలతో చర్చించి తగు చర్యలు తీసుకోవాలని,




విద్యా సంవత్సరంలో విద్యాబోధనలో ఎలాంటి ఆటంకం రాకుండా ఉండాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి , సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కురుమిద్ద జాతి రత్నానికి ఉత్తమ సేవా పురస్కారం

ఉత్కృష్ట అవార్డుకు హోంగార్డు మూలి కృష్ణ ఎంపిక

డీజీపీ శివధర్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారం



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 14, ప్రభాత సూర్య:** సత్యం, న్యాయం, ధర్మం కనిపించే ఈ మూడు సింహాలు చట్టానికి ప్రతీకలైతే కనిపించని ఆ నాలుగో సింహమే పోలీస్ అంటారు.పువ్వు పుట్టగానే పరిమళించిందన్న చందంగా అతి సామాన్య కుటుంబంలో పుట్టిన రంగారెడ్డి జిల్లా యాచారం మండలం కురుమిద్ద గ్రామానికి చెందిన మూలి కృష్ణ చిన్న వయసులోనే పోలీస్ హోంగార్డు వృత్తిలో చేరి శాంతి భద్రతల పర్యవేక్షణలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రజలకు సేవలు అందించారు. వృత్తిని ఆరాధ్య దైవంగా భావించిన మూలి కృష్ణ విధుల్లో ఉత్తమ సేవలను గుర్తించిన ప్రభుత్వం కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ద్వారా ఉత్కృష్ట పథకం ఉత్తమ సేవా పురస్కారం అందజేసింది. ఈ పురస్కారం మెడల్ ను తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి మంగళవారం మూలి కృష్ణకు అందజేసి అభినందించారు. ప్రజలకు సేవలందిస్తున్న యావత్ పోలీస్ లోకానికి హోంగార్డు మూలి కృష్ణ స్వీకరించిన అవార్డు ఆదర్శం కాగలదని పేర్కొన్నారు. పలు సందర్భాల్లో విధుల్లో చాకచక్యంగా వ్యవహరించినందున ఈ పురస్కారం లభించిందని తెలిపారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షిస్తూ కురుమిద్ద గ్రామ ప్రజలతో పాటు, స్నేహితులు, బంధువులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. నిరుపేద కుటుంబంలో జన్మించి వృత్తిలో ప్రతిభ కనబరుస్తూ, సుదీర్ఘ కాలంగా హోంగార్డుగా బాధ్యతాయుతంగా పనిచేస్తూ అందరికీ కృష్ణ ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రశంసిస్తున్నారు. ప్రభుత్వం తన వృత్తి సేవలను గుర్తించి అందించిన పురస్కారంతో తనపై మరింత బాధ్యత పెరిగిందని మూలి కృష్ణ చెప్పారు. విధుల్లో మరింత బాధ్యతాయుతంగా వ్యవహరిస్తామని అన్నారు. రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం తాము ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఉత్కృష్ట పథకం అందిస్తున్నందుకు పోలీస్ శాఖ ఉన్నత అధికారులకు మూలి కృష్ణ ధన్యవాదాలు తెలిపారు.

## పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో గాలికుంటు నివారణ టీకాలు




**మర్రిగూడ అక్టోబర్ 14(ప్రభాత సూర్య)** మర్రిగూడ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో బుధవారం నుంచి వచ్చే నెల 14వ తేదీ వరకు పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఇవ్వనున్నట్లు, డాక్టర్ సురేందర్, డాక్టర్ పసియుద్దీన్, నేతృత్వంలో రెండు బృందాలుగా టీకాలు వేస్తారు అని ఈ శిబిరాల కారణంగా పశు వైద్యశాల లో సేవలు మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు అందుబాటులో ఉంటామని ఈ సేవలు మండల ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు

# మోదీ ఫోటో ఫోజులు వద్దు, సఫాయిల కడుపు నింపు


**తుర్కయంజాల్, అక్టోబర్ 14, ప్రభాత సూర్య:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ సఫాయిల కాళ్లు కడుతూ ఫోటోలకు పోజు ఇవ్వడం తప్ప కార్మికుల కడుపు నింపింది ఏం లేదని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ అన్నారు.తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ఐదవ మహాసభలు రంగారెడ్డి జిల్లాలోని తుర్కయంజాల్ మున్సిపల్ పట్టణంలో మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ ప్రారంభ సభకు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో మున్సిపల్ కార్మికులు హాజరయ్యారు. ముందుగా రాగన్నగూడ సిఐటియు కార్యాలయం నుంచి భారీ సంఖ్యలో కార్మికులు ర్యాలీగా మహాసభ ప్రాంగణానికి చేరుకున్నారు. మహాసభ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో పెద్ద సంఖ్యలో కార్మికులు, సిఐటియు నాయకులు పాల్గొన్నారు. యూనియన్ జిల్లా కార్యదర్శి డి కిషన్ అధ్యక్షత జరిగిన ఈ సభకు ముఖ్య అతిథులుగా హాజరైన సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులను బానిసత్వంలోకి నెట్టేస్తూ బడా పారిశ్రామికవేత్తలకు పెట్టుబడుదారుల కొమ్ముకాస్తుందని అన్నారు. కేంద్రంలో ప్రధాని మోడీ పేదలు కార్మికులు పక్షాన మాట్లాడుతున్నట్టు ప్రగల్భాల్ పలకడం తప్ప ఇప్పటివరకు కార్మికుల సమస్యలను ఒక్కటి కూడా పరిష్కరించింది లేదన్నారు. కార్మికుల సమస్యల పరిష్కరించకపోగా ఎన్నో ఏళు




_గా శ్రమించి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడం జరిగింది అన్నారు.. ఈ నాలుగు లేబర్ కోడ్లు తీసుకువచ్చి కార్మికులను పెట్టుబడుదల చేతుల్లో బానిసలుగా తయారు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్, ఎస్ వి రమ, రాష్ట్ర కార్యదర్శి జే వెంకటేష్, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం రాజమల్లు, సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజు, చంద్రమోహన్, ఆహ్వాన సంఘం ఉపాధ్యక్షుడు ట్రెజరర్ ఎల్లేష్,ప్యాట్రన్స్ టీ నర్సింహ,అలాగే సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి.జగదీష్,వై స్వప్న, దేవేందర్, జిల్లా నాయకులు శేఖర్, చందు నాయక్, పాండు, ఎల్లయ్య, సిఐటియు తుర్కయంజాల్ మున్సిపల్ నాయకులు యం సత్యనారాయణ, నక్కుమల్ల యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# కల్మషం లేని గుణవంతుడు..

బొమ్మ శంకరుడు.



**సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 14( ప్రభాత సూర్య ):** కళాకారుడు (ఆర్టిస్ట్) బొమ్మ శంకర్ చౌటుప్పల్ మండల పరిధిలోని దేవలమ్మనాగారం గ్రామమైనప్పటికీ గత 25 ఏండ్ల క్రితం వృత్తి పనిమీద సంస్థాన్ నారాయణపురం ప్రాంతంలో చాలా కాలం పాటు పని దొరకడంతో... ఇక్కడి ప్రజల ఆప్యాయత, ఆత్మీయత, స్థానిక యువతతో ఏర్పడిన స్నేహంతో తిరిగి వెళ్ళకుండా ఇక్కడే స్థిరపడేలా చేశాయి. వృత్తిరీత్యా బొమ్మ శంకర్ ఆర్టిస్ట్ ఎంతటి ఎత్తైన శిఖరం అంచున రాసే పనైనా ఒప్పుకుంటే పూర్తి చేసి తీరుతాడు. ఎలాంటి చిత్రాలైనా బొమ్మ శంకర్ చాలా సులభంగా వెయ్యగల నైపుణ్యం కలవాడు. తన కళని ఆసక్తి కలిగిన ప్రతి ఒక్కరికి పంచాలనే బలమైన కోరికతో తనతో పాటు పనిచేసే ప్రతి ఒక్కరిని పూర్తిస్థాయిలో ఆర్టిస్ట్ గా తీర్చిదిద్చిన గురువుగా సమాజంలో బొమ్మ శంకర్ కు పేరుంది. ఇప్పటికే తన శిక్షణలో పదిమందికి పైగా వివిధ ప్రాంతాలలో ఆర్టిస్టులుగా మారిన పరిస్థితి, వారు ఆర్టిస్ట్ గా తమ వృత్తిపైన జీవనం సాగిస్తూ కుటుంబాన్ని సాదుకుంటూ తమ కాళ్లపై నిలబడి వినూత్న పద్ధతిలో తమ ఆర్ట్ ని ప్రదర్శిస్తూ ఆత్మగౌరంతో జీవిస్తున్నారు. బొమ్మ శంకర్ స్వీకరించిన ఏ పనైనా శ్రమకు తగ్గ ఫలితమే తప్ప.. అతిగా ఆశించిన దాఖలాలు లేవు. అందులో కూడా కొంత తగ్గించి ఇవే ఉన్నాయన్న అని అంటే కూడా ఎదిరించి ఒక్క మాటైనా ప్రశ్నించని సౌమ్యుడు. బొమ్మ శంకర్ వరసగా కొన్ని రోజులు ఒక ప్రాంతంలో పనిచేస్తే ఆ ప్రాంతమంతా తనకు చుట్టాలే, అంతటి ప్రేమను రాగాలతో పలకరిస్తూ అందరిని వావి వరసలతో కలుపుకొని ఆప్యాయంగా మాట్లాడే మాట తీరు అందరిని మంత్రముగ్ధుల్ని చేస్తాయి. బొమ్మ శంకర్ అటువైపు నుండి వస్తుందంటే చిన్నపిల్లల నుండి పండు ముసలోల్ల వరకు అందరి కళ్ళలో ఆనందమే చిన్న పిల్లలను అలరించి, ఆడించి, ఆనందింపచేస్తాడు.. ముసలోళ్లకు చేతిలో కర్రవలె తనకు చేతనైన సాయం చేస్తాడు. బొమ్మ శంకర్ విద్యలో కూడా మెరుగైన విద్యార్థే సర్వేలు గురుకుల పాఠశాల పూర్వ విద్యార్థి ఇతను అప్పట్లో పదవ తరగతి ఫలితాల్లో ప్రథమ స్థాయి మార్కులు సాధించాడు. పాఠశాల దశలో నిర్వహించిన ప్రతి పరుగు పందెంలో తనే ముందుండేవాడు. ఉన్నత విద్యను కొనసాగించలేకపోయాడు. నిరుపేద కుటుంబం, వృద్ధాప్యంతో తల్లిదండ్రులు పడుతున్న బాధను చూడలేక కుటుంబ బాధ్యతను తను తీసుకోవాల్సిన పరిస్థితి అనివార్యమైంది. చెల్లె పెండ్లి, తమ్ముడి చదువు కోసం తను కళాకారుడుగా ( ఆర్టిస్ట్, పెయింటింగ్) వృత్తిలో అడుగుపెట్టి కుటుంబాన్ని చక్కబెట్టి సమాజంలో గౌరవంగా, ఆత్మగౌరవంగా జీవిస్తున్నాడు. తనతో స్నేహబంధం ఏర్పడితే ఆపదలో అరక్షణం కూడా ఆలోచించకుండా వాలిపోతాడు, సమస్యను తన చేతనైనంత వరకు తీర్చి పెడతాడు. ఆత్మీయులకు, స్నేహితులకు, బంధువులకు ఇప్పటి వరకు 20 సార్లు రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచాడు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన ప్రపంచ, భారతదేశ, రాష్ట్ర చిత్రపటాలు, మహనీయుల బొమ్మలు, సూక్తులను పాఠశాల గోడలపై ఎలాంటి లాభపక్ష లేకుండా ఉచితంగా రాస్తాడు, గీస్తాడు. కల్మషం లేని గుణవంతుడు, బొమ్మ శంకరుడు. ప్రస్తుతం తను పదిమందికి ఉపాధిని కల్పిస్తున్నాడు. వారి కుటుంబాలకు అండగా కష్ట,సుఖాల్లో తోడుంటాడు. తన కళని అందరికీ పంచుతూ నేటి సమాజంలో యువత కు ఆదర్శంగా నిలుస్తున్నాడు ఆర్టిస్ట్ బొమ్మ శంకర్. స్వచ్ఛంద సంస్థలకు, పాఠశాలలకు, ప్రజలకు ఉపయోగపడే సామాజిక సేవా కార్యక్రమాల బ్యానర్లను తను ఎలాంటి ఫలితం ఆశించకుండా రాస్తుంటాడు. వివాదరహితుడు, క్రీడలను ప్రోత్సహిస్తాడు. ఆటల్లో ప్రతిభను కనబరిచే క్రీడాకారులకు బహుమతులను బహుకరించి ప్రోత్సహిస్తాడు. ఇక్కడి ప్రాంతంలో వినాయక చవితి సందర్భంగా భక్తులు ఆడే దాండియా, గర్భ డాన్స్ ను అప్పట్లో పరిచయం చేసింది కుడా బొమ్మ శంకరే... ముక్కుసూటి మనిషి ఎవరికి చేయించాడు. ఆత్మభిమానాన్ని చంపుకుని జీవించాడు. ఉన్నది ఉన్నట్టు మాట్లాడే స్వభావం కలవాడు. న్యాయంవైపె తన పయనం తను ఆర్థికంగా బలపడి అందనంత ఎత్తుకు ఎదగాలన్నది తన కోరిక కాదు . తన మిత్రబృందం బాగుపడితెనే తన కళ్ళల్లో ఆనందం కనబడుతుంది. ఎంత ఎదిగిన వచ్చిన నేపథ్యం, మూలాలు మర్చిపోవొద్దని బలంగా నమ్మే వ్యక్తి శంకర్. మన ప్రాంతానికి రావడానికి కారకులు సహచర కళాకారుడు ఆర్టిస్ట్ మందుగుల శ్రీనివాసన్న తో స్నేహమే ఇక్కడి ప్రాంతానికి ప్రజలకు, యువతలకు దగ్గర అయ్యేలా చేసిందని సందర్భం వచ్చిన ప్రతిసారి గుర్తు చేస్తుంటాడు,తన ఆత్మీయులతో.. ప్రస్తుతం జనతా గ్యారేజ్ అనే వాట్సాప్ గ్రూప్ ని ఏర్పాటు చేసి దాని ద్వారా స్నేహితుల, ఆత్మీయుల కష్టాల్లో తనతో పాటు గ్రూప్ సభ్యులను కూడా భాగస్వాములను చేస్తుండు. గ్రూపులో 10 మంది వరకు ఉంటారు. ప్రస్తుతం ఆపదలో ఆదుకుంటాం, కష్టాల్లో తోడుంటాం అని భావనతో బొమ్మ శంకర్ ఆధ్వర్యంలో ఇలాంటి మంచి సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు ప్రజలందరూ అభినందిస్తున్నారు. బొమ్మ శంకర్ కుంచెను పట్టి బొమ్మ వేస్తే పేరు పెట్టేదే లేదు అంత బాగుంటది తన ఆర్ట్. ఏదేమైనప్పటికీ తను కోరుకున్న ప్రతి ఆశయం నెరవేరాలని ఆశిద్దాం..

## తెలంగాణ రైజింగ్ విజన్ (2047 )సర్వేలో ఉద్యోగులందరూ పాల్గొనాలి

పి . ప్రావీణ్య జిల్లా కలెక్టర్ .




**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 14 :** తెలంగాణా రాష్ట్రాన్ని రానున్న రోజుల్లో అభివృద్ధి, సంక్షేమ రంగంలో అగ్రగామిగా నిలబెట్టేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ విజన్ -2047 డాక్యుమెంటు ను రూపొందిస్తోందని ఈ సర్వేలో ఉద్యోగులందరూ పాల్గొనాలని జిల్లా కలెక్టర్ పి . ప్రావీణ్య నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా రూపొందిస్తున్న ఈ విజన్ 2047 డాక్యుమెంట్ తయారీలో ప్రతి ఒక్క పౌరుడు భాగస్వామ్యం పొందేలా సిటిజన్ సర్వే చేపట్టారు. అక్టోబర్ 10 వ తేదీన ప్రారంభమైన ఈ సర్వేలో రాష్ట్ర ప్రజలు, ఎన్.ఆర్.ఐ లు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు. కాగా, ఈ తెలంగాణ రైజింగ్ విజన్ -2047 సర్వే లో రాష్ట్రంలోని ప్రతీ ఉద్యోగి పాల్గొని తమ విలువైన సలహాలు, సూచనలు అందించాల్సిందిగా కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశిస్తూ నేడు సర్క్యులర్ జారీ చేసింది. ఈనెల 25 వ తేదీ వరకు జరిగే విజన్-2047 సర్వేలో అందరు ఉద్యోగులు పాల్గొనడం తోపాటు ఈ సర్వే లింక్ ను, కోడ్ ను తమ తమ కార్యాలయాల్లో ప్రదర్శించడంతో పాటు విస్తృత ప్రచారం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జారీ చేసిన ఆ సర్క్యులర్ లో ఆదేశించారు. ఈ సర్వేలో పాల్గొనేందుకుగాను అనే లింక్ ద్వారా పాల్గొనాలని ఒక ప్రకటనలో తెలియచేసారు.

## రోడ్డు సౌకర్యం కల్పించాలంటూ పాపిరెడ్డి నగర్ వాసులు ఆందోళన..

కాలనీ అధ్యక్షులు బద్దం కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా....



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్లో రోడ్డు సౌకర్యం కల్పించా లంటూ పాపిరెడ్డి నగర్ అధ్యక్షులు బద్దం కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో కాలనీవాసులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 8 గంటలకు కాలనీలోని 1827వ నంబర్ ప్లాట్ ఎదుట నిర్వహించిన ఈ నిరసనలో పెద్ద సంఖ్యలో కాలనీవాసు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బద్దం కొండల్ రెడ్డి మాట్లాడుతూ..పాపిరెడ్డి నగర్లో ప్రస్తుతం 50 నుండి 60 వేలమంది ప్రజలు నివసిస్తున్నారు. మౌలిక వసతులలో ముఖ్యమైన రోడ్డు సౌకర్యం లేకపోవడం వల్ల వాహనదారులు, విద్యార్థులు, స్కూల్ బస్సులు, అంబులెన్సులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే 1827వ నంబర్ ప్లాట్ యజమానులు రోడ్డును కబ్జా చేసుకొని ప్రహరీగోడ నిర్మించడం వల్ల రోడ్డు నిర్మాణానికి అడ్డంకులు ఏర్పడ్డాయి. ఈ విషయాన్ని 2020 నుంచే పలుమార్లు జీహెచ్ఎంసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన రాలేదు అని తెలిపారు. జీహెచ్ఎంసీ అధికారులు సమస్యను తూతూ మంత్రంగా చూసి వాయిదా వేస్తున్నారని విమర్శించిన ఆయన హైడ్రా కమిషనర్ రంగనాథ్ మా ఆవేదనను అర్థం చేసుకొని కబ్జా ప్రహరీగోడను తొలగించి రోడ్డు సౌకర్యం కల్పించాలి అని విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఎస్ పి రెడ్డి, బసవరాజు, కుమార్, శ్రీనివాస్, స్థానిక మహిళలు, కాలనీవాసులు తదితరులు పాల్గొని నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి




**సంస్థాన్ నారాయణపురం అక్టోబర్ 14.( ప్రభాత సూర్య) :** నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాతృమూర్తి దొంతి కాంతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. మంగళవారం మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హనుమకొండ పట్టణంలోని దొంతి మాధవరెడ్డి నివాసానికి వెళ్లి దొంతికాంతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరితోపాటు సంస్థాన్ నారాయణపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మర్రిగూడ ఎస్ఐ అక్రమ కేసులు పెట్టాడంటూ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు

**మర్రిగూడ అక్టోబర్14 ప్రభాత సూర్య** మర్రిగూడ మండలంలోని దామర భీమనపల్లి గ్రామంలో -ప్రశాంతంగా ఊరేగింపు జరుగుతున్న ఉద్దేశపూర్వకంగా ఎస్సై వివాదం సృష్టించాడని ఆరోపణ -తాము ఎవరి పట్ల అభ్యంతరంగా ఆటంకంగా వ్యవహరించలేదని ఆవేదన- గ్రామంలోని కొందరు బంధువుల ఒత్తిడి మేరకే అక్రమ కేసులు - తమ భవిష్యత్తును నాశనం చేస్తున్నారని ఆందోళన నల్లగొండ జిల్లా మర్రిగూడ మండల ఎస్సై తమపై అక్రమంగా కేసులు నమోదు చేశారంటూ స్టేషన్ పరిధిలోని దామెర భీమనపల్లి గ్రామ యువకులు జిల్లా ఎస్పీకి మంగళవారం నాడు ఫిర్యాదు చేశారు వారు ఫిర్యాదు చేసిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ పలు వివరాలు వెల్లడించారు దసరా మరుసటి రోజు తాము గ్రామంలో ప్రశాంతంగా హిందువులు అంత కలిసి దుర్గామాత విగ్రహం ఊరేగిస్తున్నామని ఆ సమయంలో అక్కడికి ఎస్ఐ కృష్ణారెడ్డి తమ కానిస్టేబుల్ తీసుకొని ఊరేగింపుకు వచ్చారని ఫిర్యాదుల పేర్కొన్నారు ఎస్సై సౌండ్ బక్స్ లు విషయంపై అనవసరంగ వాగ్నివాదం చేశారని చెప్పారు తాము గ్రామంలో ఉండకుండా ఉద్దేశపూర్వకంగా రిమాండ్ చేసి జైలుకుపంపిస్తా రౌడీషీట్ ఓపెన్ చేస్తా అంటు అక్రమంగా కేసులు పెట్టి , బైండోవర్ చేసి తమ జీవితాలను నాశనం చేస్తున్నారని ఎస్ఐపై వారు ఎస్పీకి ఫిర్యాదు చేశారు

# కాంగ్రెస్ పార్టీ పట్ల అంకిత భావం ప్రజాదరణ ఉన్న వ్యక్తులకే పదవులు దక్కుతాయి.

› ఏఐసీసీ అబ్జర్వర్ అంజలి నిమ్బల్కర్
› పీసీసీ ఉపాధ్యక్షుడుబీ కూకట్ పల్లి ఇంచార్జ్ బండి రమేష్

**కూకట్ పల్లి, అక్టోబర్ 14 (ప్రభాత సూర్య) :**కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని పార్టీ పట్ల అంకిత భావం ప్రజాసేవా దృక్పథం ప్రజాదరణ ఉన్న వ్యక్తినే కార్యకర్తల అభిప్రాయ సేకరణ అనంతరమే జిల్లా అధ్యక్షుడిని నియమించనున్నట్లు ఏఐసీసీ అబ్జర్వర్ అంజలి నిమ్బల్కర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ దేశవ్యాప్తంగా జిల్లా అధ్యక్షులు నియామకం ప్రక్రియను ప్రారంభించడం తెలిసింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్రంలోనూ జిల్లా అధ్యక్షుల నియామకం కోసం కసరత్తు మొదలైంది. మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి ఎంపికపై కార్యకర్తల అభిప్రాయ సేకరణ కోసం ఆమె మంగళవారం మూసాపేట కైతలాపూర్ రోడ్ లోని లియో ఫంక్షన్ హాల్ లో కూకట్ పల్లి నియోజకవర్గ%శీ% కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఇంచార్జ్ బండి రమేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అంజలి మాట్లాడుతూ అధికారం, పదవుల కోసం పార్టీ పట్ల నిబద్ధత సీనియారిటీ సిన్సియారిటీ ప్రజల్లో ఆదరణ ఉన్న నాయకులను మాత్రమే పార్టీ తగిన రీతిలో గౌరవిస్తుందని గుర్తిస్తుందన్నారు. ఇతర పార్టీల మాదిరి అధిష్టానం ఆదేశాల మేరకు నాయకులను నియామకం కాకుండా కార్యకర్తల అభిప్రాయం మేరకే జిల్లా అధ్యక్షుడు నియామకం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ సూచన మేరకు





దేశవ్యాప్తంగా ఇదే తరహాలో జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ, బూత్ స్థాయి వరకు పార్టీ పదవులను కేటాయించడం జరుగుతుందన్నారు. ఇది కాంగ్రెస్ పార్టీలో ఉన్న ప్రజాస్వామ్యాన్ని సూచిస్తుందన్నారు. సమావేశం అనంతరం ఆమె కార్యకర్తలతో వ్యక్తిగతంగా కలిసి అభిప్రాయ సేకరణ చేశారు. ప్రస్తుతం జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పదవులు ఉన్నా లేకున్నా ప్రజల కోసం పనిచేస్తూనే ఉంటానన్నారు. నియోజకవర్గ ఇన్చార్జి బండి రమేష్ మాట్లాడుతూ ప్రజాధరణ ఉన్నంతకాలం కాంగ్రెస్ పార్టీ నాయకులను ఎవరు ఏమి చేయలేరు అన్నారు తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల అభివృద్ధి సంక్షేమం ధ్యేయంగా పనిచేస్తుందన్నారు సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన రూ 8 లక్షల చెక్కును బాధితుడి ఇంటికి వెళ్లి స్వయంగా అందజేసినట్లు తెలిపారు. సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడంలో యువతకు ఉద్యోగాల కల్పనలో విదేశీ పెట్టుబడులు తీసుకురావడంలో తెలంగాణ ప్రభుత్వం భారతదేశానికే దిక్సూచిగా ఉందన్నారు. ఏ నాయకుడూ పైనుంచి ఊడిపడడని ప్రజల నుంచే పుట్టుకొస్తాడన్నారు నాయకులుగా ఎదగాలంటే ప్రజా ప్రజల సమస్యలపై పోరాటం చేయాలని, ప్రజల్లోనే ఉండాలని సూచించారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక్కరికి రేషన్ కార్డు ఇచ్చిన పరిస్థితి లేదన్నారు. స్థానిక నాయకులు ప్రభుత్వ స్థలాలను చెరువులను కబ్జాలు చేసి పెద్ద ఎత్తున సొమ్ము చేసుకున్నారని రమేష్ ఈ సందర్భంగా ధ్వజమెత్తారు. సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం బ్లాక్ అధ్యక్షులు పట్లోళ్లనాగిరెడ్డి తూము వేణు టిపిసిసి కార్యదర్శి గాలి బాలాజీ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి కూకట్పల్లి అసెంబ్లీ నియోజకవర్గం మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, తూము వినయ్ కుమార్ , జిహెచ్ఎంసి ఎక్స్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు ,కర్క పెంటయ్య, సంజీవరావు, గంధం రాజు ,డివిజన్ అధ్యక్షులు, మరియు డివిజన్ మహిళా అధ్యక్షురాలు ,యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, బిసి ఎస్సీ ఎస్టీ విభాగం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బీరంగూడలో ముదిరాజ్ మహిళా భవనాన్ని ప్రారంభించిన

: ఎమ్మెల్యే జిఎంఆర్



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 14 :** అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్ తన తండ్రి నందారం మల్లయ్య గౌడ్ జ్ఞాపకార్థం సొంత నిధులతో నిర్మించిన ముదిరాజ్ మహిళా భవనాన్ని మంగళవారం స్థానిక నాయకులతో కలిసి పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. నియోజకవర్గంలోని ముదిరాజుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ఆయన తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ముదిరాజులకు సముచిత ప్రాధాన్యత అందిస్తున్నామని తెలిపారు. తండ్రి జ్ఞాపకార్థం భవనాన్ని నిర్మించడం పట్ల నరసింహా గౌడ్ ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళ లు భారి ఎత్తున హాజరయ్యారు.

## సైబర్ వలలో చిక్కుకుని 10,33 వేల రూపాయలు పోగొట్టుకున్న విద్యార్థి

హత్నూర మండలానికి చెందిన ఇంజనీరింగ్ విద్యార్థికి ఫేక్ డిపి తో మోసం

**ప్రభత సూర్య సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 14:** డక్ చాట్ క్లబ్ యాప్ అనే మొబైల్ అప్లికేషన్ ద్వారా అమ్మాయిగా నకిలీ ప్రొఫైల్ తో పరిచయమైన సైబర్ నేరగాడు ప్రేమ పేరుతో మోసం చేస్తూ, బాధితుని వద్ద నుండి రూ. 10,33,000 యూపీఐ ద్వారా బదిలీ చేయించుకున్నాడు. నిందితున్ని మంగళవారం పోలీసులు అరెస్టు చేసే రిమాండ్ కు పంపించారు. నిందితుల వివరాలు:1. సీలం సంజయ్ కుమార్ తండ్రి పేరు: సీలం సురేష్, వయసు: 19 సంవత్సరాలు, వృత్తి: విద్యార్థి, గ్రామం: మార్కాపూర్, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్. 2. గడ్డం ప్రకాశ్ తండ్రి నాగరాజు, గ్రామం: మార్కాపూర్, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్. పరారిలో ఉన్నట్టు పోలీసులు తెలిపారు.

## ఆరోగ్య మహిళ పరీక్షలు సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ :** జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాల్లో ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా నిర్వహిస్తున్న ఉచిత వైద్య పరీక్షలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. నగరంలోని సప్తగిరి కాలనీ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆరోగ్య మహిళ పరీక్షలు చేయించు కుంటున్న మహిళలతో మాట్లాడి ఉచిత పరీక్షల గురించి మరింత మందికి తెలియజేయాల న్నారు. ఆరోగ్య మహిళ పరీక్షల రికార్డు పరిశీలించారు. రక్తపోటు, షుగర్ వ్యాధిగ్రస్తుల వివరాలను పక్కాగా నమోదు చేసి వారికి ప్రతి నెలా మందులు అందజే యాలనీ అన్నారు.

## ఆస్తి పన్ను సిబ్బంది క్షేత్రస్థాయిలో మరింతగా కృషి చేయాలి

వంద శాతం ఆస్థి పన్ను వసూళ్ల లక్ష్యం చేరుకోవాలి....
జడ్సీ హేమంత్ బోర?డ్ ఐఎఎస్.....




**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** బల్దియాలో తగు ప్రాధాన్యత కలిగిన శేరిలింగంపల్లి జోన్‌లో ఆస్థి పన్ను వసూళ్లను అత్యంత పకడ్బందీగా వసూలు చేయాలని జోనల్ కమీషనర్ హేమంత్ బోర?డే ఐ.ఏ.ఎస్. పేర్కొన్నారు. ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన లక్ష్యాన్ని గడువులోగా వంద శాతం చేరుకోవాలని ఆదేశించారు. కొన్ని డాకెట్స్?లలో సాధారణ పురోగతి నమోదవుతున్నదని వాటిల్లో సిబ్బంది మరింత కృషి చేయాలన్నారు. జోన్ పరిధిలో ఆస్థిపన్ను వసూళ్ల పురోగతిపై డీసీలు, పన్ను విభాగం ఏఎంసీలు, ట్యాక్స్? ఇన్స్పెక్టర్ ల తో జోనల్ కమీషనర్ హేమంత్ బోర?డే ఐ ఏ ఎస్ , మంగళవాం జోనల్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జోన్ పరిధిలోని శేరిలింగంపల్లి, చందానగర్, పటాన్‌చెరు ఆర్‌సీపూర్ సర్కిళ్ల వారీగా ఇచ్చిన లక్ష్యంతో పాటు చేరుకున్న లక్ష్యాన్ని 34 డాకెట్ల వారీగా సమీక్షించారు. అనంతరం జడ్సీ హేమంత్ బోర?డే ఐఎఎస్ రూ. 557.25 కోట్ల లక్ష్యం నిర్ధరణ కాగా ...ఇప్పటి వరకు రూ. 326.58 కోట్ల వసూళ్ల లక్ష్యాన్ని చేరుకున్నట్లు పేర్కొన్నారు. వేడుకలు, పలు ఎన్నికలు , పండుగల నేపథ్యంలో కొంత మేర పన్ను వసూళ్ల పురోగతి మందగించిందని, ఇక నుంచి ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని జెడ్సి సూచించారు. ప్రధానంగా శేరిలింగంపల్లి, చందానగర్ సర్కిళ్లు మరింత పురోగతిని చూపించాలని ఆదేశించారు. కొన్ని డాకెట్లలో పన్ను వసూళ్లు ఆశాజనకంగా లేవని, సంబంధిత ఏఎంసీలు పకడ్బందీ పర్యవేక్షణ చేపట్టి వేగవంతం అయ్యేలా చూడాలని జడ్సీ హేమంత్ బోర?డే ఐఎఎస్ ఆదేశించారు. ఆర్థిక సంవత్సరం ముగిసేందుకు మరో అయిదున్నర నెలలే ఉన్నందున ఆస్థిపన్ను వసూళ్ల వంద శాతం లక్ష్యాన్ని గడువులోగానే చేరుకోవాలని స్పష్టం చేసారు. ఇక నుంచి ఈ ప్రక్రియపై నిరంతరం సమీక్షలు చేపడతామని, అలసత్వం ప్రదర్శిస్తే ఊరుకోబోమని జోనల్ కమీషనర్ హేమంత్ బోర?డ్ ఐఎఎస్ పేర్కొన్నారు. ఆస్థిపన్ను వసూళ్లపై అభివృద్ధి పనులు ఆధారపడి ఉన్నందున సిబ్బంది మరింత మెరుగైన పనితీరును కనబరచాలన్నారు.

## మంథనిలో విద్యను వ్యాపారంగా చూస్తున్న పలు ప్రైవేట్ పాఠశాలలు

అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి
మొద్దు నిద్రలో విద్యాశాఖ అధికారులు
ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బండెల రాజ్ కుమార్



**మంథని :** మంథని మండలంలో కొన్ని ప్రైవేటు పాఠశాలలు విద్యను వ్యాపారంగా చూస్తున్నాయని కనీస విద్య ప్రమాణాలు పాటించకుండా ఫీజుల దోపిడీ చేస్తున్న కూడా విద్యాశాఖ అధికారులు చోద్యం చుస్తున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బండెల రాజ్ కుమార్ మండిపడ్డారు. మంగళ వారం మంథని పట్టణంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బండెల రాజ్ కుమార్ హాజరై మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై నాలుగు మాసాలు కావస్తున్న ఇప్పటివరకు జిల్లా విద్యాశాఖ అధికారి, మండల విద్యాశాఖ అధికారి గాని ఏ యొక్క ప్రైవేట్ పాఠశాలను సందర్శించి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని అన్నారు. మంథనిలో ప్రైవేట్ పాఠశాలలకు ఫీజుల నియంత్రణ అనేది లేకుండా పోయిందని ఆరోపించారు. పాఠ్యపుస్తకాల నుంచి మొదలు కొని టై,బెల్ట్,ఐడి కార్డులు, డ్రెస్సుల, పేరిట పలు ప్రైవేటు పాఠశాలలు విద్యార్థుల నుండి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని అన్నారు. మంథని బాలికల (ఎస్ఎంహెచ్) హాస్టల్ కు ఇండివిద్యుయల్ వార్డెన్ నియమించాలని పలుమార్లు సంబంధిత అధికారులకు,జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చినప్పటికీ కూడా హాస్టల్స్ ను ప్రారంభించకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. హాస్టల్లను మూసివేసే దిశగా సంబంధిత అధికారులు చూస్తున్నట్టు కనబడుతుందని వారు మండిపడ్డారు. వెంటనే ఎస్సీ బాలికల (ఎస్ఎంహెచ్) హాస్టల్కు ఇండివిద్యుయల్ వార్డెన్ కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే మంథనిలో ఒక స్కూల్లో పూర్తిగా యూనిఫామ్ వేసుకు రాలేదని నెపంతో పిఈటి ఆ విద్యార్థి ని 100 బస్కీలు తీయించడం జరిగిందని ఆ సమాచారం కూడా పలు పత్రికల్లో వచ్చినప్పటికీ కనీసం ఆ స్కూలుకు వెళ్లి ఏం జరిగింది అని తెలుసుకునే పరిస్థితిలో కూడా మంథని విద్యాశాఖ అధికారులు లేరు అని అన్నారు. మంథనిలోని విద్యాశాఖ అధికారులు దున్నపోతు మీద వర్షం పడ్డ చందంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా మంథనిలోని విద్యాశాఖ అధికారులు మొద్దు నిద్ర వీడి విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఎంఈఓ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సాయి తేజ, ప్రవీణ్, గణేష్, రోహిత్ పాల్గొన్నారు.

## పారమిత ఉన్నత పాఠశాలలో స్కౌట్స్,గైడ్స్ ఇన్వెస్టిచర్ వేడుకలు

**కరీంనగర్ :** స్థానిక మంకమ్మ తోట లోని పారమిత ఉన్నత పాఠశాలలో స్కౌట్స్, గైడ్స్ ఇన్వెస్టిచ ర్ వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నూతన స్కౌట్స్ అండ్ గైడ్స్ లకు ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ , భాలాజీ, కవిత లు స్కౌట్ గైడ్స్ లకు స్కార్ఫ్ బ్యాడ్జను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ అనేది ప్రపంచంలోనే అతి పెద్ద సేవా సంస్థ. సమాజ సేవ కొరకు సిద్ధంగా ఉంటాము అనే నినాదంతో ప్రజలకు సేవ చేస్తుంది, కావున ప్రతీ విద్యార్థి ఈ కార్యక్రమంలో పాల్గొని 4 సంవత్సరాల శిక్షణ తీసుకుని గవర్నర్ రాష్ట్రపతి అవార్డులు పొంది క్రమశిక్షణ విలువలతో కూడిన జీవితాన్ని గడుపుతూ దేశసేవ చేయాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా: ఇనుగంటి ప్రసాదరావు డైరెక్టర్లు ప్రసూన, అనుకర్ రావు, వినోద రావు నూతనంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ లో చేరిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పారమిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ కవిత, సమన్వయకర్తలు, గైడ్ కెప్టెన్ రజిత, స్కౌట్స్ మాస్టర్ జిలాని లు పాల్గొన్నారు.

## టెక్స్ టైల్ పార్కును సందర్శించిన అధికారులు

-దండు మల్కాపురంలోని టెక్స్ టైల్ పార్కును సందర్శించిన చేనేత జౌళి శాఖ జేడీ ఎన్.వి.రావు





**చౌటుప్పల్.అక్టోబర్ 14. ప్రభాత సూర్య :** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం,దండు మల్కాపురంలోని టెక్స్ టైల్ పార్కును చేనేత జౌళి శాఖ జాయింట్ డైరెక్టర్ ఎన్వి రావు మంగళవారం సందర్శించి పార్కులో ఉత్పత్తి చేసిన వస్తువులను అమ్మకానికి ఏర్పాటుచేసిన ప్రదర్శనశాలను ఆయన పరిశీలించారు. ప్రఖ్యాత చిత్రకారిణి రిజిమ కళాఖండాలను తిలకించి ప్రశంసించారు. కళాకారుడు శ్రవణ్ వెదురుతో తయారుచేసిన ఉత్పత్తులను పరిశీలించారు. ప్రాచీన బాతిక్, బ్లాక్, స్క్రీన్, టై అండ్ డై పద్ధతులను నవీకరించి ప్రముఖ అష్ట కళాకారుడు కే. కృష్ణమూర్తి తయారుచేసిన వస్త్రాలను పరిశీలించి అభినందించారు. ఈ పార్కులోని మరమగాలపై దేవాలయాలకు సరఫరా చేయడానికి కండువాలను టీజీస్కో ద్వారా తయారు చేయిస్తున్నట్టు తెలిపారు. మరమగ్గాలపై నేస్తున్న కండువాలను పరిశీలించారు. టెక్స్టైల్ పార్కులో సౌకర్యాలు కల్పించాలని, నిర్వహణ బాధ్యతలను టీజీ ఐఐసీకి అప్పగించాలని ఐలా సర్వీస్ కమిటీ అధ్యక్షుడు ఎం కే డి ప్రసాద్ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, ఐ ఐ హెచ్ టి సహాయ ప్రిన్సిపల్ కుమార్, సలహాదారు కోప్రసాచారి, చేనేత జౌళి శాఖ ఏడి శ్రీనివాసరావు, అభివృద్ధి అధికారి బాల మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా సీఎంఆర్ ఎఫ్

: ఎమ్మెల్యే



**ప్రగత సూర్య సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 14 :** పెద్దల ఆరోగ్యానికి భరోసా ఇస్తూ లబ్ధిచేగూర్చడానికే సీఎంఆర్ఎఫ్ పథకం తేవడం జరిగిందని ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డిఅన్నారు, మంగళవారం నర్సాపూర్ లోని తన నివాస గృహంలో శివాంపేట మండలానికి చెందిన పలువురి లబ్ధిదారులకు మంజూరైన ?46,500/బి నలభై ఆరు వేల ఐదు వందల రూపాయల చెక్కును ఎమ్మెల్యే సునితారెడ్డి అందజేశారు , కార్పొరేట్ వైద్యం అందలేని పేదలకు ఈ పథకం వరంలా మారిందన్నారు ఆమె వెంట బీఆర్ఎస్ శ్రేణులు అశోక్ గౌడ్,సత్యం గౌడ్,జీవన్ రెడ్డి,విఠల్,రఘువీర్ ,తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతలకు పెండింగ్ బోనస్ వెంటనే చెల్లించాలి

:నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 14 :** మెదక్ జిల్లాకు గత సీజన్ కు సంబంధించి సన్నవడ్ల బోనస్ ముప్పై రెండు కోట్ల రూపాయలను అలాగే నర్సాపూర్ నియోజకవర్గానికి సంబంధించి ఎనిమిది కోట్ల రూపాయల బోనస్ ను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రతులకు చెల్లించాలని నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునితారెడ్డి డిమాండ్ చేశారు, మంగళవారం కూల్చారం మండలంలోని కొంగోడు, నాయిని జలాల్ పూర్,అంసాన్ పల్లి , కుల్చారం సీతారాం తాండా, అప్పాజీ పల్లి, పోతాంశెట్టి పల్లి తండాల్లో ఏర్పాటు చేసిన ఐకేపీ సెంటర్లలో వరి కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే సునితారెడ్డి హాజరై ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటికే గతనెల కురిసిన అకాల వర్షాల అతివృష్టి కారణంగా చేతి కొచ్చిన పంటలన్నీ నీట మునిగి రైతులు పుట్టెడు దుఃఖంలో ఉన్నారని రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన ధాన్యాన్ని ఎలాంటి ట్రాన్స్పోర్టు ఇబ్బందులు కలగకుండా అదిధికారులు చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాల ధాన్యంవద్ద పెండింగ్ లేకుండా లోడింగ్ అన్ లోడింగ్ త్వరగా చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు, కేంద్రం వద్ద సంచులు , సుతిల్లు,మిషన్లు అందుబాటులోఉంచాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి డబ్బులు వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలన్నారు.గత సీజన్ లో రైతులకు ఎరువులు దొరకక రాత్రింబవళ్ళు కేంద్రాల చుట్టూ తిరిగినా ప్రభుత్వం సరిపడ ఎరువులు అందించలేదన్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలవల్ల సింగూరు డ్యాం లోనుండి నీళ్లను వదలడం వల్ల చాలా గ్రామాల్లో రైతులు తమ చేతికి వచ్చినటువంటి పంటలన్నీ నీట మునిగిపోవడం జరిగిందన్నారు.ఇందుకు గాను పంట నష్టాన్ని అంచనా వేయడానికి కేంద్రం నుండి ప్రత్యేక బృందం జిల్లాకు రావడం జరిగిందన్నారు.ఎక్కడ నాయకులు వారిని మెదక్ చుట్టు పక్కల పరిసర ప్రాంతాల్లో నామ మాత్రంగా తిప్పి ఇక్కడ నర్సాపూర్ నియోజకవర్గం లోని కొల్చారం,చిలప్ చేడ్, హత్నూర,మండలాలలో జరిగిన పంట నష్టాన్ని పరిశీలించకపోవడం బాధాకరమని గుర్తుకుచేశారు.కావున పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి ?25 వేల రూపాయల చొప్పున నష్ట పరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు సంతోష్ మేఘమాల,మండల పార్టీ అధ్యక్షులు గౌరీ శంకర్,నరేందర్ రెడ్డి, సంతోష్ రావు, అరిగే రమేష్,సోమ నర్సింలు, రవి తేజా రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ వలలో చిక్కుకుని 1,33 వేల రూపాయలు పోగొట్టుకున్న విద్యార్థి

హత్నూర మండలానికి చెందిన ఇంజనీరింగ్ విద్యార్థికి ఫేక్ డిపి తో మోసం



**ప్రభత సూర్య సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 14:** డక్ చాట్ క్లబ్ యాప్ అనే మొబైల్ అప్లికేషన్ ద్వారా అమ్మాయిగా నకిలీ ప్రొఫైల్ తో పరిచయమైన సైబర్ నేరగాడు ప్రేమ పేరుతో మోసం చేస్తూ, బాధితుని వద్ద నుండి రూ. 10,33,000 యూపీఐ ద్వారా బదిలీ చేయించుకున్నాడు. నిందితున్ని మంగళవారం పోలీసులు అరెస్టు చేసే రిమాండ్ కు పంపించారు. నిందితుల వివరాలు:1. సీలం సంజయ్ కుమార్ తండ్రి పేరు: సీలం సురేష్, వయసు: 19 సంవత్సరాలు, వృత్తి: విద్యార్థి, గ్రామం: మార్కాపూర్, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్. 2. గడ్డం ప్రకాశ్ తండ్రి నాగరాజు, గ్రామం: మార్కాపూర్, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్. పరారిలో ఉన్నట్టు పోలీసులు తెలిపారు.

# 20 ప్రాణాలు బుగ్గిపాలు

జైసల్మీర్

దాదాపు 57 మంది ప్రయాణికులతో మొదలైన ఒక ప్రైవేట్ బస్సు ప్రయాణం అత్యంత విషాదాంతంగా ముగిసింది. బస్సు వేగంగా దూసుకెళ్తున్నప్పుడు ఒక్కసారిగా అంటుకున్న అగ్నికీలలు రెప్పపాటులో బస్సును ఆవహించి అందులోని 20 మంది ప్రయాణికుల ప్రాణాలు తీశాయి. రాజస్థాన్‌లోని జైసల్మీర్ నగరం సమీపంలో మంగళవారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో జైసల్మీర్%-%జోధ్‌పూర్ జాతీయరహదారిపై ఈ ఘోర అగ్నిప్రమాదం జరిగింది. పోలీసుల ప్రాథమిక దర్యాప్తు ప్రకారం బస్సు వెనక భాగంలో షాట్ సర్క్యూట్ సంభవించడంతో ఒక్కసారిగా పెద్ద ఎత్తున పొగ రావడం మొదలైంది. బస్సు అత్యంత వేగంగా వెళ్తుండటంతో గాలులు తోడై మంటలు చెలరేగి వేగంగా బస్సును చుట్టుముట్టాయి. డ్రైవర్ గమనించి బస్సును రహదారిపై ఒక పక్కకు ఆపి అందర్నీ అప్రమత్తంచేసేలోపే 20 మంది ప్రయాణికులు ఆ మంటలకు సజీవ దహనమయ్యారు. 16 మంది ప్రయాణికులకు తీవ్రస్థాయిలో కాలిన గాయాలయ్యాయి. వీరిలో కొందరి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది. విషయం తెల్సుకున్న అగ్నిమాపక, ఆర్మీ సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని క్షతగాత్రులను సమీప ఆస్పత్రులకు తరలించారు. మార్గమధ్యంలో ఇతర వాహనాలు, ట్రాఫిక్ అడ్డుతగలకుండా గ్రీన్‌చానల్ ఏర్పాటుచేశారు. జోధ్‌పూర్ ఆస్పత్రిలో గాయపడిన ప్రయాణికులకు పూర్తిస్థాయిలో చికిత్స, సహాయ సహకారాలు అందించాలని రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. పరిస్థితిని సమీక్షించేందుకు సీఎం జైసల్మీర్‌కు చేరుకున్నారు.





**మొత్తంగా కాలిపోయిన బస్సు**

తొలుత మంగళవారం మధ్యాహ్నం జైసల్మీర్ నుంచి బస్సు జోధ్‌పూర్‌కు బయల్దేరింది. బయల్దేరిన 10 నిమిషాలకే బస్సు అగ్ని ప్రమాదానికి గురైందని పోక్రాన్ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే ప్రతాప్ పురీ మీడియాతో చెప్పారు. వేగంగా వెళ్తున్న బస్సులో చెలరేగిన మంటలు గాలుల ధాటికి రెప్పపాటులో మొత్తంగా అంటుకోవడంతో ప్రమాదతీవ్రత భారీస్థాయిలో ఉంది. మంటలకు బస్సు మొత్తం కాలిపోయింది. బస్సులో పడుకుని ప్రయాణించే విభాగం మొత్తం కాలిబూడిదైంది. కొందరి ప్రయాణికుల మృతదేహాలు అగ్నికికాలిపోయి మాంసం ముద్దలుగా మారిపోయాయి. డీఎన్ఏ పరీక్షల తర్వాతే మృతదేహాలను కుటుంబసభ్యులు అప్పగించనున్నారు. విషయం తెల్సి ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుల కుటుంబాలకు తలో రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. గాయపడిన వారికి తలో రూ. 50,000 అందజేయనున్నారు. ప్రమాదంపై రాష్ట్ర గవర్నర్ హరిబావూ బగాదే సైతం తీవ్ర విచారం వ్యక్తంచేశారు. ప్రమాదానికి గురైన బస్సును కొత్త యజమాని కేవలం ఐదు రోజుల క్రితమే కొనుగోలు చేసినట్లు వార్తలొచ్చాయి. ప్రమాద సమయంలో బస్సు నుంచి పెద్ద ఎత్తున మంటలు, దట్టంగా పొగ వెలువ డుతున్న వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారా యి.

# మీ అభివృద్ధిలో భారత్ విశ్వసనీయ భాగస్వామి

న్యూఢిల్లీ

మంగోలియా దేశాభివృద్ధిలో భారత్ విశ్వసనీయ భాగస్వామి పాత్ర పోషిస్తుందని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. నాలుగురోజుల భారత పర్యటనలో భాగంగా మంగళవారం ఢిల్లీకి చేరుకున్న మంగోలియా అధ్యక్షుడు ఉఖ్నా ప్రధాని నరేంద్ర మోదీతో చర్చలు జరిపారు. అధ్యక్ష బాధ్యతలు చేపట్టాక ఉఖ్నా భారత్‌కు రావడం ఇదే తొలిసారి. ఇరువురి ద్వైపాక్షిక చర్చల తర్వాత మోదీ మాట్లాడారు. " భారత్, మంగోలియా బంధం కేవలం ద్వైపాక్షికం కాదు. అంతకుమించిన గాఢమైన, ఆత్మీయ, ఆధ్యాత్మిక బంధం. మన ఇరుదేశాల భాగస్వామ్యం ఇరు దేశాల ప్రజల సత్సంబంధాల్లో ప్రతిబింబిస్తోంది. భారత్ అందించిన 1.7 బిలియన్ డాలర్ల ఆర్థికసాయంతో మంగోలియాలో చేపట్టిన చమురు శుద్ధి కర్మాగారం ప్రాజెక్ట్ ఆ దేశ ఇంధన రక్షణకు మరింత భద్రత చేకూరుస్తుంది. విదేశాల్లో భారత్ చేపట్టిన అతిపెద్ద అభివృద్ధి భాగస్వామ్య ప్రాజెక్ట్ ఇదే. ఇందులో మంగోలియా సిబ్బందితోపాటు 2,500 మందికిపైగా భారతీయ నిపుణులు పనిచేస్తూ ఈ ప్రాజెక్ట్‌ను సుసాధ్యం చేస్తున్నారు. ఇది మాత్రమేకాకుండా ఎన్నో అంతర్జాతీయ వేదికలపై ఇరు దేశాల భాగస్వాములుగా



కొనసాగుతున్నాయి. ఇండో%-%పసిఫిక్‌లో స్వేచ్ఛా, సులభతర, సమగ్రత వాణిజ్యానికి ఇరుదేశాలు కృషిచేస్తున్నాయి. గ్లోబల్ సౌత్ వాణిని గట్టిగా ఇరుదేశాలు గట్టిగా వినిపిస్తున్నాయి. మంగోలియా పౌరులకు భారత్ ఉచితంగా ఈ%-%వీసాలను అందించనుంది" అని మోదీ చెప్పారు.

**పలు రంగాల్లో పరస్పర సహకారం**

ఈ సందర్భంగా ఉఖ్నా భారత్‌ను పొగిడారు. "స్వచ్ఛ ఇంధన రంగంలో భారత్ అద్భుతంగా నాయకత్వ పాత్ర పోషిస్తోంది. ముఖ్యంగా అంతర్జాతీయ సౌరకూటమిలోనూ భారత్ తనదైన కీలక భూమిక పోషిస్తోంది" అని శ్లాఘించారు. తర్వాత మోదీ మాట్లాడారు. "బౌద్ధమతం విషయంలో ఇరుదేశాలు తోబుట్టువులే. గౌతమ బుద్ధుడి ముఖ్య శిష్యులైన సరిపుత్ర, మౌద్గల్యయానల పవిత్ర అవశేషాలు వచ్చే ఏడాది మంగోలియాకు భారత్ అప్పగించనుంది. గందన్ బౌద్ధారామానికి భారత్ త్వరలో ఒక సాంస్కృతిక ఉపాధ్యాయుడిని పంపనుంది. ఆయన అక్కడి బౌద్ధ ప్రాచీన ప్రతులను అధ్యయనం చేయనున్నారు.

మంగోలియాలో బౌద్ధమత వ్యాప్తికి నాటి బిహార్‌లోని పురాతన నలంద విశ్వవిద్యాలయం ఎంతగానో సాయపడింది. ఇప్పుడు అదే రీతిలో గందన్ మఠం, నలంద వర్సిటీల మధ్య అనుసంధానాన్ని మెరుగుపరుస్తాం "అని మోదీ చెప్పారు. "లద్దాఖ్ స్వయంప్రతిపత్తి పర్వతప్రాంత అభివృద్ధి మండలి, మంగోలియాలోని అరా?ంగాయ్ ప్రావిన్స్‌ల మధ్య సాంస్కృతిక బంధం బలపడేందుకు మంగళవారం ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాం. రక్షణ మొదలు భద్రత, ఇంధనం, గనులు, సమాచార సాంకేతికత, విద్య, ఆరోగ్యం, సంస్కృతిక సహకార రంగాల్లో ఇరుదేశాల భాగస్వామ్యం, పరస్పర సహకారం మరింత బలపడింది" అని మోదీ అన్నారు. 1955లో ఇరుదేశాల మధ్య దౌత్యసంబంధాలు మొదలయ్యాయి.

## రాష్ట్ర ప్రభుత్వం దర్యాప్తు చేయకుంటే మీరే విచారణ చేపడతారా

న్యూఢిల్లీ

తమిళనాడులో మద్యం షాపు లైసెన్సుల స్కాంలో తమిళనాడు రాష్ట్ర మార్కెటింగ్ కార్పొరేషన్ (టీఎన్ఎసఎంఏసీ) పాత్రపై దర్యాప్తు చేపట్టిన ఈడీకి సుప్రీంకోర్టు కీలక ప్రశ్నలు సంధించింది. ఒక నేరాన్ని రాష్ట్రప్రభుత్వం దర్యాప్తు చేయడం లేదని మీరు అనుమానిస్తే.. మీరే వెళ్లి సొంతగా విచారణ చేపడతారా? ఇలాగైతే సమాఖ్యవాదం ఏముంటుంది? దర్యాప్తు హక్కు రాష్ట్రప్రభుత్వానిది. దానిని మీరే లాగేసుకోవడం లేదా' అని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ ఈడీని మంగళవారం నిలదీశారు. మద్యం షాపుల లైసెన్సుల స్కాంలో టీఏఎసఎంఏసీ అవకతవకలకు పాల్పడిందంటూ.. ఈడీ విచారణ చేపట్టింది. కార్పొరేషన్‌కు చెందిన పది కార్యాలయాల్లో ఈ ఏడాది మొదట్లో సోదాలు చేపట్టింది. లెక్కకు రాని రూ.వెయ్యి కోట్ల నగదు స్వాధీనం చేసుకున్నామని తెలిపింది. దీనిని తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఆ వ్యాజ్యం మంగళవారం మరోసారి విచారణకు వచ్చింది. తమిళనాడు తరఫున సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. ఈడీ తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ (ఏఎసజీ) స్పందిస్తూ.. రాష్ట్రప్రభుత్వం 47 కేసులు పెట్టినా.. అవినీతి విచ్చలవిడిగా కొనసాగుతోందని.. అందుచేత ఈడీ దర్యాప్తు చేయొచ్చని అన్నారు. చీఫ్ జస్టిస్ జోక్యం చేసుకుని.. అలాగైతే సమాఖ్యవాదం పరిస్థితేంటని అడిగారు. చట్ట ఉల్లంఘన జరిగిందని దర్యాప్తు సందర్భంగా ఈడీ కనిపెడితే.. దానిని రాష్ట్రప్రభుత్వ దర్యాప్తు సంస్థతో పంచుకోవాలని పీఎంఎల్ఏ సెక్షన్ 66(2) చెబుతోందని గుర్తుచేశారు. అనంతరం టీఏఎసఎంఏసీపై ఈడీ దర్యాప్తు, సోదాలు, వస్తువుల స్వాధీనంపై గతంలో విధించిన స్టే ఉత్తర్వులను ధర్మాసనం పొడిగించింది.

## ఐజీ ఆత్మహత్య కేసులో ట్విస్ట్

చండీగఢ్

హరియాణా సీనియర్ పోలీస్ అధికారి, ఇన్‌స్పెక్టర్ జనరల్ (ఐజీ) పూరన్‌కుమార్ కుమార్ ఆత్మహత్య వ్యవహారంలో ఊహించని పరిణామం చోటుచేసుకుంది. పూరన్‌కుమార్‌పై వచ్చిన అవినీతి ఆరోపణపై విచారణ దర్యాప్తు జరుపుతున్న రోహ్‌తక్ ఏఎస్ఐ సందీప్‌కుమార్ ఆత్మహత్య చేసుకున్నారు. అంతకుముందు ఆయన పూరన్ కుమార్‌పై తీవ్రమైన అవినీతి ఆరోపణలు చేశారు. సందీప్‌కుమార్ మృతదేహాన్ని రోహ్‌తక్‌లోని ఆయన నివాసంలో గుర్తించారు. మృతదేహం వద్ద మూడు పేజీల లేఖతోపాటు ఆయన మొబైల్‌లో ఆరు నిమిషాల సెల్ఫీ వీడియో లభించాయి. అందులో ఆయన పూరన్‌కుమార్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. తన ను కులం పేరుతో వేధించారని ఆరోపిస్తూ పూరన్ కుమార్ తన ఆత్మహత్య లేఖలో పేర్కొన్న 8 మంది పోలీస్ అధికారుల్లో ఒకరైన రోహ్‌తక్ ఎస్పీ బిజర్నియా ఎంతో నిజాయితీగల మంచి వ్యక్తి అని సందీప్‌కుమార్ తన ఆత్మహత్య లేఖలో పేర్కొనటం గమనార్హం. సందీప్‌కుమార్ తన రివాల్వర్‌తో కాల్చుకుని మరణించాడని రోహ్‌తక్ ప్రస్తుత ఎస్పీ ఎస్ఎస్ భోరియా తెలిపారు. 'మా డిపార్ట్‌మెంట్‌లో సందీప్‌కు మార్ ఎంతో కష్టపడి పనిచేసే నిజాయితీగల వ్యక్తి'అని చెప్పారు. సందీప్ ఆత్మహత్య లేఖ గురించి మీడియా ప్రశ్నించగా.. దాని గురించి ఇప్పుడే మాట్లాడటం సమస్యలకు దారితీస్తుందని, ఫోరెన్సిక్ బృందం దర్యాప్తు జరుపుతోందని పేర్కొన్నారు. కాగా, తన మరణంతో అయినా దేశం నిజం తెలుసుకుంటుందని సందీప్ తన సెల్ఫీ వీడియోలో పేర్కొన్నారు. 'పూరన్‌కుమార్ అవినీతిపరుడు. అందుకు అనేక సాక్ష్యాలు ఉన్నాయి. దర్యాప్తులో వివక్షను నిరసిస్తూ నేను ప్రాణత్యాగం చేస్తున్నాను. ఆ అవినీతి కుటుంబాన్ని అస్సలు వదలొద్దు. కులరాజకీయాలతో వ్యవస్థను హైజాక్ చేస్తున్నారు' అని అందులో పేర్కొన్నాడు. లిక్కర్ కాంట్రాక్టర్ నుంచి పూరన్‌కుమార్ తరఫున రూ.2.5 లక్షలు లంచం తీసుకున్నాడని ఆరోపణలు ఎదుర్కొంటున్న కానిస్టేబుల్ సుశీల్‌కుమార్‌ను అరెస్టు చేయటంలో సందీప్‌కుమార్ కీలకంగా వ్యవహరించారు. కాగా, పూరన్‌కుమార్‌పై కుల వివక్ష ఆరోపణలు ఎదుర్కొంటున్న రాష్ట్ర డీజీపీ శత్రుజీత్ కపూర్‌ను నాయబ్‌సింగ్ సైనీ ప్రభుత్వం సెలవుపై పంపింది. ఆయన స్థానంలో తాత్కాలిక డీజీపీగా 1992 బ్యాచ్ ఐపీఎస్ అధికారి ఓపీ సింగ్‌కు బాధ్యతలు అప్పగించింది.

**మోదీ రాతిగుండె కరగదా?: రాహుల్**

పూరన్‌కుమార్ కుటుంబాన్ని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. పూరన్ కుమార్‌ను కులంపేరుతో వేధించి ఆత్మహత్యకు కారణమై అధికారులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. భర్త మృతదేహానికి గౌరప్రదంగా అంత్యక్రియలు నిర్వహిం చేందుకు పూరన్‌కుమార్ సతీమణి, సీనియర్ ఐఏఎస్ అధికారి అమ్‌నీత్ పీ కుమార్, ఆయన ఇద్దరు కుమార్తెలు వారాలుగా ఎదురు చూస్తున్నారని.. అయినా ప్రధాని మోదీ, సీఎం సైనీ రాతి మనసులు కరగటం లేదని ఆరోపించారు. ఎంత చదువుకున్నా, ఎంత ప్రజ్ఞా పాఠవాలు ఉన్నా, జీవితంలో ఎంత ఎత్తుకు ఎదిగి నా ఈ దేశంలో దళితులపై అణచివేత తప్పదని పూరన్‌కుమార్ ఆత్మహత్య ఘటన నిరూపిస్తోందని రాహుల్‌గాంధీ పేర్కొన్నారు.

# మల్లోజుల వేణుగోపాల్‌రావు లొంగుబాటు

పెద్దపల్లి

గత కొన్ని రోజులుగా వామపక్షవాదులు, ప్రజాసంఘాల శ్రేణులు ఊహిస్తున్నట్లుగానే.. సీపీఐ (మావోయిస్టు) కేంద్ర కమిటీ, పొలిట్ బ్యూరో, సెంట్రల్ మిలిటరీ కమిషన్ సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్‌రావు పోలీసులకు లొంగిపోయారు. నాలుగున్నర దశాబ్దాల ఉద్యమ, అజ్ఞాత జీవితం వీడి మంగళవారం మహారాష్ట్రలోని గడ్చిరోలి పోలీసుల ఎదుట 60 మంది మావోయిస్టులతో కలిసి ఆయన లొంగిపోయారు. వీరిలో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీకి చెందిన ముగ్గురు సభ్యులు, పలు డివిజినల్ కమిటీలకు చెందిన పది మంది సభ్యులు కూడా ఉన్నారు. మొత్తం 54 ఆయుధాలతో సహా వీరు లొంగిపోయారని, ఆ ఆయుధాల్లో ఏడు ఏకే 47లు, తొమ్మిది ఇన్సాస్ రైఫిళ్లు ఉన్నాయని ఒక పోలీసు అధికారి వెల్లడించారు. సోమవారం రాత్రి 10 గంటల సమయంలో మావోయిస్టులు వారంతటవారే లొంగిపోయేందుకు ముందుకు వచ్చారని తెలిపారు. మహారాష్ట్రలోని హెూడ్రి అనే గ్రామం వద్ద నుంచి వారిని పోలీసు వాహనాల్లో గడ్చిరోలి పోలీసు ప్రధాన కార్యాలయానికి తీసుకొచ్చామని వెల్లడించారు. అక్కడ ఆయుధాలను అప్పగించి వారు లొంగిపోయారన్నారు. కాగా, మల్లోజుల వేణుగోపాల్‌రావు మీద రూ.6 కోట్ల రివార్డు ఉంది. వందకు పైగా కేసులు నమోదై ఉన్నాయి.

**అత్యంత కీలక నేతల్లో ఒకరు**

70 ఏళ్ల వయసున్న వేణుగోపాల్‌రావు అలియాస్ భూపతి, సోనును మావోయిస్టు పార్టీలో అత్యంత కీలకమైన నేతల్లో ఒకరిగా భావిస్తారు. ఆ పార్టీ సిద్ధాంతకర్తగా ఆయనకు పేరుంది. ఛత్తీసగఢ్ అడవుల్లోని పార్టీకి బాహ్యప్రపం చానికి మధ్య ఆయన అనుసంధానకర్తగా కూడా వ్యవహరించినట్లు సమాచా రం. ఆపరేషన్ కగార్ నేపథ్యంలో ఈ ఏడాది మే నెలలో మావోయిస్టు పార్టీ

**లొంగుబాట్ల వెనుక పోలీసు నిఘా వర్గాల సుదీర్ఘ కసరత్తు**

ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు మరణించిన తర్వాత..



పార్టీకి తదుపరి సారథ్యం వహించే నేతల్లో వేణుగోపాల్‌రావు పేరు కూడా ప్రముఖంగా వినిపించింది. అయితే, ఆ బాధ్యతలు తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీకి అప్పగించారని, పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఆయన నియమితులయ్యారని వార్తలు వెలువడ్డాయి. మరోవైపు, కగార్‌లో భాగంగా వరుసగా ఎన్‌కౌంటర్లు జరగటం, మావోయిస్టు పార్టీ అత్యంత సీనియర్ నేతలను, సెంట్రల్ కమిటీ సభ్యులను కోల్పోవటం జరుగుతూ వచ్చింది. వచ్చే ఏడాది మార్చి నాటికి మావోయిస్టు ఉద్యమాన్ని తుదముట్టిస్తామని కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్‌షా చెబుతున్నట్లుగానే ఈ పరిణామాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే, మావోయిస్టు పార్టీలో అంతరంగిక చర్చ ప్రారంభమైనట్లు సమాచారం. ఆయుధాలు విడిచిపెట్టి జనజీవనస్రవంతిలో కలిసి, ప్రజా సమస్యలపై బహిరంగ ఉద్యమాలు నిర్మించాలని తద్వారా మావోయిస్టు పార్టీని రక్షించుకుందామని వేణుగోపాల్ ప్రతిపాదించగా.. దానిని ఇతర నేతలు వ్యతిరేకించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే వేణుగోపాల్ నుంచి అనూహ్యంగా విడుదలైన ఒక బహిరంగలేఖ పెను సంచలనం సృష్టించింది. సాయుధపోరును తాత్కాలికంగా వదిలిపెట్టి శాంతిమార్గంలోకి వస్తామని, ప్రభుత్వంతో చర్చలు జరపటానికి సిద్ధమంటూ ఆయన మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి అభయ్ హెూదాలో, తన ఫొటో ముద్రించి ఉన్న లేఖను విడుదల చేశారు. ఈ లేఖకు ప్రతిగా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్.. సాయుధ పోరాటాన్ని వీడేది లేదంటూ ఓ లేఖ విడుదల చేశారు. ఆ తర్వాత కూడా వేణుగోపాల్ తన ప్రతిపాదనను సమర్థిస్తూ మరో లేఖ విడుదల చేశారు. దీంతో ఆయన లొంగిపోవడం ఖాయమని అంతా భావించారు. వారం రోజుల క్రితమే ఆయన హైదరాబాద్ పోలీసులకు లొంగిపోయారనే వార్తలు కూడా వెలువడ్డాయి. తాజాగా, ఆయన మహారాష్ట్రలో పోలీసుల ఎదుట లొంగిపోయినప్పటికీ, అందుకు సంబంధించిన ఫొటోలను మాత్రం ప్రభుత్వం విడుదల చేయలేదు. కాగా, వేణుగోపాల్‌రావుకు మావోయిస్టు పార్టీలో కొన్ని కమిటీలు మద్దతు తెలపటం, భారీ సంఖ్యలో లొంగిపోవటం వంటి పరిణామాలు కూడా చోటుచేసుకున్నాయి. ముఖ్యంగా, వేణుగోపాల్‌రావు ప్రోద్బలంతోనే తెలంగాణలోని భద్రాది-కొత్తగూడెం, ములుగు ప్రాంతాల్లో పలువురు మావోయిస్టులు లొంగిపోయినట్లుగా పోలీసు వర్గాలు తెలిపాయి.

**ఆనందంగా ఉంది**

తమ బాబాయి అడవులను వీడి జనజీవన స్రవంతిలో కలిసేందుకు ముందుకు రావడం ఆనందంగా ఉందని మల్లోజుల వేణుగోపాల్‌రావు పెద్దన్న ఆంజనేయులు కుమారుడు దిలీపశర్మ తెలిపారు. ఆయన ఎలా ఉంటారో ఇప్పటి వరకు చూడలేదని తెలిపారు. ఉద్యమంలోకి వెళ్లిపోయిన కొడుకులను ఒక్కసారైనా చూడాలన్న కోరిక నెరవేరకుండానే నానమ్మ మధురమ్మ మరణించిందని ఆవేదన వ్యక్తం చేశారు. మావోయిస్టుల పునరావాసానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు అభినందనీయమని దిలీప్ శర్మ పేర్కొన్నారు.

**ఆరుగురు మావోయిస్టుల లొంగుబాటు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు, 81, 141 బెటాలియన్ అధికారులు నిర్వహిస్తున్న ఆపరేషన్ చేయూతతో మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ రోహిత్‌రాజు ఎదుట ఆరుగురు మావోయిస్టులు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో బీజాపూర్ జిల్లాకు చెందిన మిలీషియా కమాండర్ పడ్డం లక్మా, సీఎన్ఎం కమాండర్ దొడ్డి బుద్రు, పార్టీ సభ్యులు లేఖం బండి, మడవి కోసా, మిలీషియా మెంబర్ మడవి లక్మా, సుక్మా జిల్లాకు చెందిన పార్టీ సభ్యుడు కుంజం పాపారావు ఉన్నారు.

**కోటన్న స్ఫూర్తిగా అడవి బాట**

పెద్దపల్లి పట్టణానికి చెందిన మధురమ్మ, వెంకటయ్య దంపతులకు మల్లోజుల మూడో సంతానం. ఆయన రెండో అన్న మల్లోజుల కోటేశ్వర్‌రావు అలియాస్ కిషన్‌జీ 1975లో సీపీఐ(ఎంఎల్) పీపుల్స్‌వార్ పార్టీలో చేరి అంచలంచెలుగా ఎదిగారు. కేంద్ర కమిటీ సభ్యుడిగా, పొలిట్‌బ్యూరో సభ్యుడిగా పని చేశారు. 2011 నవంబరు 11న పశ్చిమ బెంగాల్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో కిషన్‌జీ మరణించారు. సోదరుడు కిషన్‌జీ స్ఫూర్తితోనే వేణుగోపాల్‌రావు సైతం 1980 ప్రాంతంలో నక్సల్ ఉద్యమంలోకి అడుగుపెట్టారు. 2010 ఏప్రిల్‌లో దంతేవాడలో 76 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్ల మృతికి కారణమైన ఘటనలో వేణుగోపాల్ కీలకపాత్ర పోషించారని చెబుతారు. అదే ఏడాది కేంద్ర కమిటీ సభ్యుడు చెరుకూరి రాజ్‌కుమార్ ఎన్‌కౌంటర్‌లో మరణించిన అనంతరం కేంద్ర కమిటీ అధికార ప్రతినిధిగా నియమితుడయ్యారు. కేంద్ర కమిటీ సభ్యుడిగా, పొలిట్ బ్యూరో సభ్యుడిగా వేణుగోపాల్ పార్టీలో కీలక బాధ్యతలు నిర్వహించారు. అభయ్ పేరిట లేఖలు విడుదల చేసేవారు. ఉద్యమంలో వేణుగోపాల్‌కు సహచరిగా ఉన్న గడ్చిరోలి జిల్లాకు చెందిన సిడాం విమలచంద్ర అలియాస్ తారక అలియాస్ వత్సల ఈ ఏడాది జనవరి 1న మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ ఎదుట లొంగిపోయారు.

# ఎన్‌వోసీ ఇంజనీర్లపై బదిలీ వేటు

-మొదటిపేజీ తరువాయి


వారికి స్థానచలనం కల్పించింది. హైదరాబాద్ సీఈ పరిధి నుంచి ఇతర జిల్లాలకు ఆన్‌డ్యూటీపై పంపించింది. వారి స్థానంలో వివిధ జిల్లాల్లో పనిచేస్తున్న వారికి బాధ్యతలు అప్పగిస్తూ నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా మంగళవారం మెమో నెం.8180 జారీ చేశారు. ఏఈ, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(ఏఈఈ), డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(డీఈఈ), ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(ఈఈ), సూపరింటెండింగ్ ఇంజనీర్(ఎసఈ), డిప్యూటీ సీఈ హెూదాలో హైదరాబాద్ సీఈ పరిధిలో పనిచేస్తున్న మొత్తం 51 మంది ఇంజనీర్లను హైదరాబాద్ నగరం బయటి ప్రాంతాలకు పంపించారు. వారి స్థానంలో జిల్లాల్లో పనిచేస్తున్న 55 మంది ఇంజనీర్లను ఆన్‌డ్యూటీపై హైదరాబాద్ సర్కిల్ సీఈ కార్యాలయం పరిధిలో నియమించారు. తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకు ఈ మేరకు ఉద్యోగుల సర్దుబాటు కొనసాగుతుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నీటిపారుదల శాఖలో హైదరాబాద్, సంగారెడ్డి చీఫ్ ఇంజనీర్(సీఈ) ప్రాంతాలంటేనే ఎన్‌వోసీల జారీకి కేంద్రాలనే ఆరోపణలున్నాయి. పైసలిస్తే చాలు.. చెరువులు, కుంటలు, కాల్వల్లో నిర్మాణాలకు కూడా నిరభ్యంతరంగా ఎన్‌వోసీలు ఇస్తారనే పేరుంది. దీనిపై ఇప్పటికే సీఎం కార్యాలయంతోపాటు నీటిపారుదల శాఖ మంత్రికి కూడా ఫిర్యాదులు వచ్చాయి. దాంతో ఈ కార్యాలయాన్ని ప్రక్షాళన చేయాలని వారం క్రితం ప్రభుత్వం ఆదేశాలివ్వడంతో దీనిపై కసరత్తు పూర్తి చేశారు. పైరవీలు, రాజకీయ పలుకుబడితో కార్యాలయం పరిధిలో దీర్ఘకాలంగా తిష్టవేసి అక్రమాలకు పాల్పడుతున్నట్టు ఆరోపణలుండడంతో క్షేత్ర స్థాయి పోస్టుల్లో పనిచ్టేస ఇంజనీర్లందరినీ బదిలీ చేయాలని మంత్రి ఆదేశించినట్టు తెలిసింది. ఉద్యోగుల సాధారణ బదిలీలపై ప్రస్తుతం అమల్లో ఉన్న నిషేధాన్ని ఉల్లంఘిస్తే.. సంబంధిత ఉద్యోగుల జీతాలను ఆర్థిక శాఖ నిలుపుదల చేసే అవకాశం ఉండడంతో ప్రస్తుతానికి ఆన్‌డ్యూటీపై ఇతర ప్రాంతాలకు పంపించి.. నిషేధం ఎత్తివేసిన తర్వాత బదిలీ చేయాలని నీటిపారుదల శాఖ నిర్ణయించింది.

**కొత్తకుంట ఎన్‌వోసీతో కదిలిన డొంక..**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం మంఖాల్ లోని కొత్తకుంట చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు ఎన్‌వోసీ జారీ చేసినట్టు వచ్చిన ఆరోపణలపై ఇటీవల నీటిపారుదల శాఖ విచారణ జరిపించగా.. సంచలన అంశాలు వెలుగుచూశాయి. కొత్తకుంట చెరువు ఎఫ్‌టీఎల్ 8.284 ఎకరాల్లో విస్తరించి ఉండగా, 2.03ఎకరాలేనని పేర్కొంటూ ఎన్‌వోసీ జారీ చేశారని హైడ్రా, నీటిపారుదల శాఖ విచారణలో తేలింది. ఈ వ్యవహారంపై ఆరోపణలు రావడంతో ఎన్‌వోసీ జారీ రికార్డులను మాయం చేసినట్టు వెల్లడైంది. నిబంధనల ప్రకారం.. ఎన్‌వోసీ జారీ చేయాలంటే క్షేత్రస్థాయి నుంచి ఫైలు రావాలి. ఆ ఫైలులో నోట్స్ ఉంటాయి. కానీ, అసలు ఫైలే లేకుండా ఎన్‌వోసీ జారీ చేయడంపై ప్రభుత్వం ఆగ్రహంతో ఉంది. ఈ వ్యవహారంలో హైదరాబాద్ సీఈ కె.ధర్మను గతంలోనే పోస్టు నుంచి తొలగించి సరెండర్ చేసింది. ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిలో ఏఈఈ వి.గంగరాజు ఏడాదిగా విధులకు గైర్హాజరవుతున్నారు.డీఈఈ కె.జగదీశ్వర్, ఈఈ కె.బన్సీలాల్, ఎస్ఈ హైదర్‌ఖాన్ సైతం పాత్రధారులుగా గుర్తించారు. వీరిలో గంగరాజు, కె.జగదీశ్వర్‌ను ప్రభుత్వం ఓడీపై ఇతర జిల్లాలకు పంపించింది. మరో ఎస్ఈ పుష్కర్‌ను ఇటీవలే బదిలీ చేసింది.

# జూబ్లీహిల్స్ ఓట్ చోరీపై నేడు హైకోర్టుకు

హైదరాబాద్




జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో నమోదైన నకిలీ ఓటర్లను వెంటనే తొలగించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. డూప్లికేట్ ఓటర్ల నమోదు ద్వారా అక్రమాలకు సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఓటరు జాబితా విశ్వసనీయత ప్రశ్నార్థకమైన నేపథ్యంలో కేంద్ర ఎన్నికల కమిషన్ వెంటనే స్పందించాలన్నారు. తాము లేవనెత్తిన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని సమగ్ర దర్యాప్తు చేయాలన్నారు. ఓట్ చోరీకి సంబంధించిన రుజువులను తమ పార్టీ కార్యకర్తల సహకారంతో రెండు రోజుల వ్యవధిలోనే ప్రజల ముందు పెట్టామన్నారు. అయినా ఎన్నికల కమిషన్ ఎందుకు తొలగించడం లేదని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ ఓటరు జాబితాలో చోటుచేసుకున్న అక్రమాలపై మంగళవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. తాము రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి ఫిర్యాదు చేసి 24 గంటలు దాటినా కేంద్ర ఎన్నికల సంఘం నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో బుధవారం హైకోర్టును ఆశ్రయిస్తున్నట్లు కేటీఆర్ చెప్పారు.

**అసాధారణంగా ఓట్లు పెరిగాయ్..**

'తెలంగాణ ఓట్ చోరీ అంశంపై రాహుల్ గాంధీ స్పందించాలి. బిహార్‌లో ఓటు చోరీ జరిగితే తెలంగాణలో ఓట్ల చోరీ ద్వారా ఎన్నికల్లో గెలవాలని కాంగ్రెస్ చూస్తోంది. రాహుల్ గాంధీ రాజ్యాంగం ప్రతులను చేతిలో పట్టుకొని అన్ని రాష్ట్రాల్లో నీతి సూక్తులు వల్లె వేస్తున్నారు. కానీ కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణలో మాత్రం దొంగ ఓట్లతో ఎన్నికల్లో గెలవాలని యత్నిస్తోంది. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కింది అధికారులతో కుమ్మక్కైన అంశాన్ని రాహుల్ గాంధీ పరిగణనలోకి తీసుకొని ఇక్కడ జరిగిన దొంగ ఓట్ల అంశంపై స్పందించాలి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సందర్భంగా 23వేల ఓట్లు పెరిగాయని ఎన్నికల సంఘం చెబుతోంది. మరో 12వేల ఓట్లు తొలగించామని చెబుతున్నా అసాధారణంగా ఓట్లు పెరగడం అనేక అనుమానాలకు తావిస్తోంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎంపికైన వ్యక్తి అక్రమంగా ఓటరు ఐడీ కార్డులను పంపిణీ చేయడంపై ఎన్నికల సంఘం కేసు కూడా నమోదు చేసింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ సొంత తమ్ముడు వెంకట్ ప్రవీణ్ యాదవ్‌కు మూడు ఓట్లు ఉన్నాయి.

ఈ వ్యవహారంలో ఎన్నికల అక్రమాల కోసం కిందిస్థాయి అధికారులను కాంగ్రెస్ ఉపయోగించుకుందనే అనుమానం ఉంది. కాంగ్రెస్ అభ్యర్థి సోదరుడికి మూడు ఓట్లు ఉన్న తర్వాత స్వేచ్ఛగా ఎన్నిక జరుగుతుందని ఎలా అనుకోవాలి. ఎన్ని రకాల కుట్రలు, కుతంత్రాలు చేసినా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి విజయం సాధిస్తారు'అని కేటీఆర్ పేర్కొన్నారు.

# కన్నీటి మంటలు

హైదరాబాద్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక యుద్ధంలో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత కన్నీరు.. మంటలు రేపుతోంది. బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో తన భర్త, దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌ను తలుచుకుని సునీత పెట్టుకున్న కన్నీళ్లు, దీనిపై మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు, అందుకు బీఆర్ఎస్ ముఖ్యనేతలు కేటీఆర్, సబితా ఇంద్రారెడ్డి, శ్రీనివాసగౌడ్ కౌంటర్లతో మంగళవారం ప్రచారం హీటెక్కింది. వాస్తవానికి జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తూ.. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో జరిగిన అవినీతిని ఎత్తి చూపాలని సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల తన నివాసంలో జరిగిన సమావేశంలో పార్టీ నేతలకు సూచించారు. ఈ ఎన్నికలో బీఆర్ఎస్ సెంటిమెంట్‌నే నమ్ముకుని ఎన్నికలకు దిగుతోందని, ఈ నేపథ్యంలో మాగంటి గోపీనాథ్‌పై, ఆయన కుటుంబ సభ్యులపై విమర్శలకు పోవద్దని అన్నారు. అయితే సోమవారం రహమత్‌నగర్‌లో జరిగిన బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత సమావేశంలో మాగంటి సునీత తన భర్తను గుర్తు చేసుకుంటూ కన్నీరు పెట్టుకున్న తీరు.. కాంగ్రెస్ నేతలను ఒక్కసారిగా ఉలిక్కిపడేట్లు చేసింది. దీంతో సునీతతో బీఆర్ఎస్ నాయకత్వం కన్నీళ్లు పెట్టిస్తోందంటూ మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, పొన్నం ప్రభాకర్ మంగళవారం ప్రచారంలో వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ నేతలు పదేళ్లపాటు రాష్ట్రాన్ని దోపిడీ చేశారని, మళ్లీ దోపిడీ చేయడానికి కన్నీళ్లను కూడా వదిలిపెట్టడంలేదని ఆరోపించారు. కన్నీళ్ల ద్వారా అధికారాన్ని మళ్లీ పొందే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.

**సునీత అంటే సానుభూతి ఉన్నా..**

సునీత అంటే తమకు సానుభూతి ఉందని, కానీ.. అందరి ముందూ ఆమె మైక్ పట్టుకుని ఏడవడం విడ్డూరంగా ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. పదేళ్లలో ప్రజల సమస్యలను పరిష్కరించని బీఆర్ఎస్ వాళ్లు.. ఇవాళ మహిళను ఏడిపిస్తూ ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. గతంలో ఎమ్మెల్యే చనిపోతే ఉప ఎన్నికలో ఇతర పార్టీలు అభ్యర్థిని పెట్టేవి కావని, కానీ.. ఆ సంప్రదాయాన్ని తుంగలో తొక్కిందే బీఆర్ఎస్ పార్టీ అని తెలిపారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్‌రావు చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ ముఖ్య నాయకులు కేటీఆర్, సబితా ఇంద్రారెడ్డి, శ్రీనివాసగౌడ్ తీవ్రంగా తప్పుబట్టారు. మాగంటి సునీత భావోద్వేగంపై విమర్శలు చేసిన కాంగ్రెస్ నేతలు నీతిమాలిన మనుషులంటూ కేటీఆర్ మండిపడ్డారు. ఆమె ఆవేదనపై కూడా విమర్శలు చేస్తున్నవారు ఎంత సిగ్గులేనివారో సమాజం చూస్తోందన్నారు. కుటుంబ పెద్దను కోల్పోయిన సునీత భావోద్వేగానికి గురైతే.. దానిపై కూడా కాంగ్రెస్ నేతలు అవాకులు, చవాకులు పేలడం దారుణమన్నారు. ఒక మహిళగా, కుటుంబ పెద్దను కోల్పోయిన బాధ, ఆవేదన ఆమెకు ఉండదా? అని ప్రశ్నించారు. మాగంటి గోపీనాథ్ కుమార్తెపై కూడా అక్రమ ఎన్నికల కేసు పెట్టడం కాంగ్రెస్ పార్టీ నీతిలేని రాజకీయాలకు నిదర్శనమన్నారు.

**మహిళ దుఃఖంపై విమర్శలా?**

ఒక మహిళ దుఃఖంపైనా విమర్శలు చేస్తున్న కాంగ్రెస్ మంత్రులను యావత్ మహిళా లోకం క్షమించదని సబితా ఇంద్రారెడ్డి అన్నారు. భర్తను కోల్పోయి తప్పనిసరి పరిస్థితుల్లో.. నమ్ముకున్న ప్రజల కోసం ప్రజా జీవితంలోకి వచ్చిన తమలాంటి వారిని ఆ వ్యాఖ్యలు ఎంతగానో బాధించాయన్నారు. రాష్ట్రంలో బాధ్యతాయుతమైన పదవిలో ఉండి సమాజానికి మంత్రులు ఇచ్చే సందేశం ఇదేనా? అని ప్రశ్నించారు. సునీతపై చేసిన వ్యాఖ్యలకు యావత్ మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలని 'ఎక్స్'లో ఆమె డిమాండ్ చేశారు. కమ్మ సామాజికవర్గం మద్దతుతో మంత్రి అయిన తుమ్మల.. అదే సామాజికవర్గానికి చెందిన మహిళ దుఃఖంలో ఉంటే అవమానిస్తారా? అని మాజీ మంత్రి శ్రీనివాసగౌడ్ మండిపడ్డారు. సునీతను అవమానించిన మంత్రులు తుమ్మల, పొన్నం ప్రభాకర్ వెంటనే ఆమెకు క్షమాపణలు చెప్పాలన్నారు.



**ఇప్పుడు సెంటిమెంట్లు గుర్తొచ్చాయా?: మేడిపల్లి సత్యం**

సిటింగ్ ఎమ్మెల్యే చనిపోతే పోటీ పెట్టకుండా ఏకగ్రీవం చేసే సంప్రదాయానికి తూట్లు పొడిచిందే కేసీఆర్ అని కాంగ్రెస్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు లేని సెంటిమెంట్లు.. కేటీఆర్‌కు ఇప్పుడు గుర్తుకు వచ్చాయా? అని ప్రశ్నించారు. కేటీఆర్ డ్రామాలు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో చెల్లవని, ఆ నియోజకవర్గ ప్రజలు అభివృద్ధికే పట్టం కడతారని పేర్కొన్నారు. పీజేఆర్ చనిపోయాక జరిగిన ఖైరతాబాద్ ఉప ఎన్నికలో ఆయన కుమారుడు విష్ణు పోటీ చేస్తే.. బీఆర్ఎస్ తరపున కేసీఆర్ అభ్యర్థిని పెట్టారని, ప్రస్తుతం కేటీఆర్ పక్కన తిరుగుతున్న విష్ణుకు ఆ సోయి కూడా లేదని విమర్శించారు. నారాయణఖేడ్ ఎమ్మెల్యే కిష్టారెడ్డి, పాలేరు ఎమ్మెల్యే రాంరెడ్డి వెంకట్‌రెడ్డి చనిపోయినప్పుడు జరిగిన ఉప ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ అభ్యర్థులను పోటీకి పెట్టిందని గుర్తు చేశారు. ఆ ఎమ్మెల్యేల కుటుంబాల కన్నీళ్లు కల్వకుంట్ల కుటుంబానికి అప్పుడు కనిపించలేదా? అని నిలదీశారు.

## సాదాబైనామాకు విచారణే ప్రామాణికం!

హైదరాబాద్

తెల్లకాగితాలపై ఒప్పందాల(సాదాబైనామా)తో జరిగిన భూ కొనుగోళ్లను క్రమబద్ధీకరించేందుకు రెవెన్యూ అధికారులు విచారణనే ప్రామాణికంగా తీసుకుంటున్నారు. పెద్దల సమక్షంలో జరిగిన భూముల కొనుగోళ్లకు ఇన్నాళ్లకు అధికారిక గుర్తింపు దక్కుతుండటంతో రైతుల కుటుంబాల్లో ఆనందం వ్యక్తమవుతోంది. కాకపోతే పదకొండేళ్లకు ముందు జరిగిన ఒప్పందాలతో భూముల కొనుగోలు జరగడంతో విచారణ సందర్భంగా పూర్తిస్థాయి ఆధారాలు చూపడం కష్టంగా మారుతోంది. దీంతో రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో చేపడుతున్న విచారణ కీలకంగా మారింది. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు పది లక్షల ఎకరాలకు సాదాబైనామాలతో ఒప్పందాలు జరిగాయి. 2020 అక్టోబరు నుంచి నవంబరు వరకు సాదాబైనామాల దరఖాస్తులను స్వీకరించగా 8.90 లక్షల అర్జీలు వచ్చాయి. అదే ఏడాది ఆర్వోఆర్-1971 రద్దు కావడంతో న్యాయ వివాదం ఏర్పడి దరఖాస్తుల పరిశీలన నిలిచిపోయింది. ఈ ఏడాది ఆగస్టులో హైకోర్టు.. దరఖాస్తుల పరిశీలన, క్రమబద్ధీకరణకు అనుమతి ఇచ్చింది. ఈ నేపథ్యంలో ఆర్వోఆర్ 2025 ప్రకారం లబ్ధిదారులకు, విక్రయదారులకు నోటీసులు జారీ చేస్తున్నారు. భూ భారతి చట్టం సెక్షన్-6 ప్రకారం సాదాబైనామా క్రమబద్ధీకరణ అధికారాలు ఆర్డీవోకు కల్పించారు. తహసీల్దార్ విచారణ నిర్వహించి దస్త్రాన్ని ఆర్డీవోకు పంపాల్సి ఉంటుంది. అనంతరం అర్హులైన వారికి క్రమబద్ధీకరించి పట్టాలు అందజేయనున్నారు.

2014 జూన్ రెండో తేదీకి ముందు తెల్లకాగితాలపై జరిగిన ఒప్పందాలను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటున్నారు.

సాగు చేసుకుంటున్న చాలా మంది వద్ద ఒప్పంద పత్రం మినహా ఇతర ఆధారాలు లేవు. కొంతమంది చేతుల్లో భూములు ఉన్నా పత్రాలు లేవు. ఇలాంటి పక్షంలో రెవెన్యూ అధికారుల విచారణ కీలకంగా మారింది. కొందరు పహాణీలు, శిస్తు రసీదులు సమర్పిస్తున్నారు.

2016 తర్వాత జిల్లాల్లో జమాబందీ నిలిచిపోవడంతో పహాణీల్లోనూ సరైన సమాచారం లేదు.


చట్టం ప్రకారం కొనుగోలుదారుడికి, విక్రయదారుడికి నోటీసులు జారీ చేసి సాక్షుల వాంగ్మూలం తీసుకుంటున్నారు.

భూములు విక్రయించిన యజమానుల పేర్లు రెవెన్యూ రికార్డుల్లో కొనసాగుతున్న కారణంగా చాలాచోట్ల వారు ఆ భూములు కొనుగోలు చేసిన వారికి క్రమబద్ధీకరించేందుకు ముందుకు రావడం లేదు. ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ, ఆదిలాబాద్ జిల్లాల్లో ఇలాంటి పరిస్థితులు ఉన్నాయి.

నాడు విక్రయించిన యజమానులు చనిపోయిన కేసుల్లో వారి కుటుంబ సభ్యులు ఇప్పుడు అభ్యంతరం చెబుతున్నారు.

భూముల ధరలు భారీగా పెరిగిన కొన్ని జిల్లాల్లో ఎకరాకు కొంత ధర ఇవ్వాలని రికార్డుల్లో యజమానులుగా ఉన్న వారు డిమాండ్ చేస్తున్నారు.

## ఆర్ఆర్ఆర్ నం.161ఏఏ




-మొదటిపేజీ తరువాయి

కమిటీ పచ్చజెండా ఊపుతుంది. తాజాగా రీజినల్ రింగురోడ్డు ఉత్తర భాగం సాంకేతిక, ఆర్థిక పరమైన అంశాల అప్రైజల్‌ను పూర్తి చేసుకుని పీపీపీఏసీ ఆమోదముద్రకు వెళ్లింది. త్వరలో ఆ కమిటీ కూడా సమావేశమై దీనికి తుది అనుమతి ఇవ్వనుంది. మరో పక్షం/నెల రోజుల్లో స్పష్టత రానున్నట్టు తెలిసింది. ఆ వెంటనే టెండర్లు తెరిచి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించనున్నారు. నవంబరులో ఉత్తర భాగం టెండర్లను తెరవను న్నారు. అప్పటికి రోడ్డుకు జాతీయ రహదారి నంబరు రావాల్సి ఉంది. దీంతో దీనికి ఎన్‌హెచ్ 161ఏఏ నంబరును కేటాయించనున్నారని తెలిసింది. ఎన్‌హెచ్ 161ఏఏ ఎన్ఈ (నేషనల్ ఎక్స్‌ప్రెస్‌వే)గా రికార్డుల్లో ఉంటుందని సమాచారం. ప్రస్తుతం ఆ నంబరును సంగారెడ్డి నుంచి తూప్రాన్, గజ్వేల్, భువనగిరి మీదుగా చౌటుప్పల్ వరకు ఉన్న రోడ్డుకు ఉంది. గతంలో రాష్ట్ర రహదారిగా ఉన్న ఆ రోడ్డును రీజినల్ రింగురోడ్డు ప్రతిపాదన సమయంలో జాతీయ రహదారిగా గుర్తించారు.

అప్పట్లో ఆ రోడ్డును రీజినల్ రింగురోడ్డులో భాగంగా అభివృద్ధి చేయాలన్న ఆలోచన ఉండేది. కానీ, దాన్ని ఎక్స్‌ప్రెస్ వేగా నిర్మించాలని నిర్ణయించటంతో, ఉన్న పాత రోడ్డు బదులు గ్రీన్‌ఫీల్డ్ రోడ్డుగా నిర్మించాలని ఆ తర్వాత నిర్ణయించారు. ఫలితంగా ఆ రోడ్డు దీనికి సమాంతరంగా కొనసాగనుంది. అయితే రీజినల్ రింగురోడ్డు జాతీయ రహదారి ఎక్స్‌ప్రెస్‌వేగా రూపుదిద్దుకోనున్నందున, దానికి సమాంతరంగా కొనసాగే పాత రోడ్డును జాతీయ రహదారి హెూదా తొలగించి తిరిగి రాష్ట్రరహదారిగా మార్చనున్నారు. అప్పుడు దానికి 161ఏఏ నంబరు తొలగిపోతుంది. దాని నిర్వహణ పూర్తిగా రాష్ట్రప్రభుత్వ అధీనంలోని ఆర్అండ్‌బీ పరిధిలోకి చేరుతుంది. ఇప్పటికే 161 నంబరుతో ప్రధాన జాతీయ రహదారి, 161ఏ నెంబరుతో మరో రోడ్డు ఉన్నందున 161ఏఏ నంబరు ఏర్పడింది. మూడు రోడ్లకు అదే నంబరు ఉండనున్నందున అయోమయం లేకుండా రీజినల్ రింగురోడ్డుకు కొత్త నంబరు కేటాయించాలన్న అభిప్రాయం కూడా ఉంది. దీనిపై తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. అప్పటివరకు 161 ఏఏతోనే రీజినల్ రింగురోడ్డు కొనసాగనుంది.

## వైద్య కళాశాలల నిర్మాణానికి రూ.500 కోట్లు!

-మొదటిపేజీ తరువాయి

కాగా, వైద్య ఆరోగ్యశాఖలో కేంద్రం నుంచి వచ్చే నిధులపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సీఎం రేవంత్ అధికారులను ఆదేశించారు. అందుకు సంబంధించిన సమగ్ర కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ముఖ్యంగా పీఎం అభిమ్, జాతీయ ఆరోగ్య మిషన్, 15వ ఆర్థిక సంఘం ద్వారా రాష్ట్రానికి అందాల్సిన నిధులను వెంటనే రాబట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. కేంద్రం ఇచ్చే 60% నిధులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున 40% నిధులను జమ చేస్తే, వెంటనే వస్తాయని అధికారులు సీఎం దృష్టికి తీసుకొచ్చినట్లు సమాచారం. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న వైద్య కళాశాలు, నర్సింగ్, టిమ్స్ ఆస్పత్రులు, నిమ్స్ ఆస్పత్రి విస్తరణ, వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్ప త్రి నిర్మాణ పురోగతిపై సీఎం ఆరా తీసినట్లు తెలిసింది. ఈ ప్రాజెక్టులకు ఇప్పటివరకు ఎంత ఖర్చు పెట్టారు? ఇంకెంత వెచ్చించాలి? అనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నట్లు సమాచారం. వైద్య, నర్సింగ్ కళాశాలలు, ఆస్పత్రుల నిర్మాణం నిలిచిపోకూడదని సీఎం ఆదేశించినట్లు తెలిసింది.

**సీఎంతో రేవంత్‌తో మీనాక్షి భేటీ**

రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డితో భేటీ అయ్యారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ(డీసీసీ)ల నియామక ప్రక్రియ, జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, ప్రచారం తదితర అంశాలపై ఇరువురూ చర్చించారు. కాగా, సీఎం రేవంత్ బుధవారం హనుమకొండ వెళ్లనున్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తల్లి స్మారక కార్యక్రమంలో పాల్గొని, నివాళులు అర్పించనున్నారని ముఖ్యమంత్రి కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది.

# బిజినెస్

## ప్రత్యక్ష పన్నుల నికర వసూళ్లు రూ. 11.89 లక్షల కోట్లు




ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అక్టోబర్ 12 వరకు ప్రత్యక్ష పన్నుల నికర వసూళ్లు 6.33 శాతం వృద్ధితో రూ.11.89 లక్షల కోట్లకు చేరాయి. ఈ మేరకు ఆదాయపు పన్ను శాఖ గణాంకాలు విడుదల చేసింది. కార్పొరేట్ పన్ను వసూళ్లు పెరగడం, రిఫండ్‌లు నెమ్మదించడం ఇందుకు నేపథ్యం. స్థూలంగా చూస్తే ప్రత్యక్ష పన్ను వసూళ్లు(రిఫండ్‌లకు ముందు) రూ. 13.92 లక్షల కోట్లుగా ఉన్నాయి. గత సంవత్సరం ఇదే కాలంలో రూ. 13.60 లక్షల కోట్లుగా ఉన్నాయి. జారీ చేయబడిన వాపసులు రూ. 2.03 లక్షల కోట్లకు తగ్గాయి, ఇది 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ. 2.41 లక్షల కోట్లతో పోలిస్తే దాదాపు 16 శాతం క్షీణత. మొత్తం వసూళ్లలో కార్పొరేట్ పన్ను వసూళ్లు రూ. 4.91 లక్షల కోట్ల నుంచి రూ. 5.02 లక్షల కోట్లకు పెరిగాయి, అయితే కార్పొరేటేతర పన్ను వసూళ్లు (వ్యక్తులు, హెచ్‌యూఎఫ్‌లు సహా) రూ. 5.94 లక్షల కోట్ల నుంచి రూ. 6.56 లక్షల కోట్లకు పెరిగాయి. సెక్యూరిటీ లావాదేవీల పన్ను (ఎస్‌టీటీ) వసూల్లు స్వల్పంగా రూ. 30,878 కోట్లకు పెరిగాయి. ఇతర పన్నులు మొత్తం రూ. 294 కోట్లుగా ఉన్నాయి. 2025-26 పూర్తి ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వం రూ. 25.20 లక్షల కోట్ల ప్రత్యక్ష పన్ను వసూళ్లు జరుగుతాయని ఇది గత ఆర్థిక సంవత్సరం కంటే 12.7 శాతం అధికం.

## 8 ఏళ్ల కనిష్టానికి రిటైల్ ద్రవ్యోల్బణం



దేశంలో రిటైల్ ద్రవ్యోల్బణం గణనీయంగా తగ్గింది. సోమవారం కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం, సెప్టెంబర్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 1.54 శాతంగా నమోదైంది. ఇది 2017 తర్వాత నమోదైన అత్యల్పమని మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇక, అంతకుముందు ఆగష్టులో నమోదైన 2.07 శాతం కంటే కూడా భారీగా దిగొచ్చింది. సమీక్షించిన నెలలో ద్రవ్యోల్బణ తగ్గుదలకు ప్రధానంగా కూరగాయలతో పాటు పాటు వంటనూనె, పండ్లు, తృణ ధాన్యాలు, పప్పుధాన్యాలు, గుడ్లు, ఇంధన ధరలు తగ్గిపోవడమే. సెప్టెంబర్ నెలలో అహార పదార్థాల ద్రవ్యోల్బణం -2.28 శాతంగా ఉంది. 2018, డిసెంబర్ తర్వాత ఆహార ద్రవ్యోల్బణం అత్యల్పంగా నమోదైంది. అలాగే, గ్రామీణ ప్రాంతాల్లో మొత్తం ద్రవ్యోల్బణం -2.17 శాతం, పట్టణ ప్రాంతాల్లో -2.47 శాతం ఉంది. గత నెలలో ఇంధన ద్రవ్యోల్బణం 2.43 శాతంగా, విద్యుత్ ధరలు ఆగస్టులో 2.43 శాతం నుంచి సెప్టెంబర్‌లో 1.98 శాతానికి తగ్గాయి. కూరగాయల ధరలు సెప్టెంబర్ నెలలో 21.38 శాతం తగ్గాయని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

# హెచ్‌సీఎల్ టెక్ లాభం రూ.4,235 కోట్లు




ఐటీ సేవల కంపెనీ హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26) రెండో త్రైమాసికంలో రూ.4,235 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని నమోదు చేసింది. 2024-25 జులై-సెప్టెంబరు లాభం రూ.4,237 కోట్లతో పోలిస్తే లాభంలో పెద్దగా మార్పులేదు. ఇదే సమయంలో ఏకీకృత ఆదాయం రూ.28,862 కోట్ల నుంచి 10.6% వృద్ధితో రూ.31,942 కోట్లకు చేరింది. జూన్ త్రైమాసిక లాభం రూ.3,843 కోట్లతో చూస్తే 10.2 శాతం వృద్ధి సాధించింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఆదాయ వృద్ధి అంచనా 3-5 శాతాన్ని కొనసాగిస్తున్నట్లు కంపెనీ పేర్కొంది. సేవల వ్యాపారం ఆదాయ అంచనాలను 3-5 శాతం నుంచి 4-5 శాతానికి సవరించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రూ.12 మధ్యంతర డివిడెండును కంపెనీ బోర్డు ప్రకటించింది. రికార్డు తేదీని అక్టోబరు 17గా, డివిడెండు చెల్లింపు తేదీని అక్టోబరు 28గా నిర్ణయించారు. 'గత త్రైమాసికంలో అడ్వాన్స్‌డ్ ఏఐ ఆదాయం 100 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.880 కోట్లు)ను దాటింది. మొత్తం ఆదాయంలో ఇది 3 శాతానికి సమానం. నిర్వహణ మార్జిన్ 17.5 శాతంగా ఉంది. జూన్ త్రైమాసికంతో పోలిస్తే మార్జిన్లు 116 బేసిస్ పాయింట్లు వృద్ధి చెందాయి. అన్ని విభాగాల్లో కలిపి 2.6 బి.డాలర్ల ఆర్డర్లు పొందాం' అని హెచ్‌సీఎల్ టెక్ సీఈఓ, ఎండీ సి.విజయ్ కుమార్ పేర్కొన్నారు. కొత్త ఒప్పందాల మొత్తం కాంట్రాక్టు విలువ (టీసీవీ) రెండో త్రైమాసికంలో 15.8 శాతం పెరిగి 2.56 బి.డాలర్లు (రూ.22,500 కోట్లు)గా నమోదైంది. ఎటువంటి భారీ ఆర్డరు లేకుండా కంపెనీ తొలిసారి 2.5 బి.డాలర్ల మైలురాయిని అధిగమించిందని విజయ్ కుమార్ తెలిపారు. కంపెనీ మొత్తం వ్యాపారంలో 56.2% వాటా కలిగిన అమెరికా ఆదాయం 2.4 శాతం పెరిగింది. ఐరోపా 7.6%, భారత వ్యాపారం 0.6% వృద్ధి సాధించాయి. హెచ్1బీ వీసా ఫీజుల పెంపు గురించి మాట్లాడుతూ, వీసాలపై ఆధారపడటాన్ని కంపెనీ తగ్గించుకుందని, స్థానిక నియామకాలు, శిక్షణకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు వెల్లడించారు. త్రైమాసిక వేరియబుల్ పేను ఫిక్స్‌డ్ పేగా చేసి, ఉద్యోగుల వేతనాలు చెల్లించనున్నట్లు కంపెనీ ప్రకటించింది. అక్టోబరు నుంచి వేతనాల పెంపును అమలు చేస్తున్నట్లు తెలిపింది. సమీక్షా త్రైమాసికంలో కంపెనీ నికరంగా 3,489 మంది ఉద్యోగులను చేర్చుకుంది. సెప్టెంబరు త్రైమాసికం చివరకు మొత్తం ఉద్యోగుల సంఖ్య 2,26,440గా నమోదైంది. జూన్ త్రైమాసికంలో ఇది 2,23,151గా ఉంది. గత త్రైమాసికంలో కంపెనీ 5,196 మంది ఫ్రెషర్లను నియమించుకుంది.

# ఉద్యోగులు ఇక పీఎఫ్ నుంచి 100 శాతం తీసుకోవచ్చు




ఉద్యోగులకు ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ ఈపీఎఫ్ఓ అదిరే శుభవార్త చెప్పింది. ప్రావిడెంట్ ఫండ్ ఖాతా నుంచి డబ్బులు ఉపసంహరణకు సంబంధించిన నిబంధనల సరళీకరణకు ముందుకొచ్చింది. ఇప్పుడు పీఎఫ్ ఖాతాదారులు ఉద్యోగి, యజమాని వాటా సహా పీఎఫ్ అకౌంట్లోని నిధుల్లో ఉపసంహరించుకోగల బ్యాలెన్సులో 100 శాతం విత్ డ్రా చేసుకోవచ్చని తెలిపింది. ఈ మేరకు కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ నేతృత్వంలో జరుగుతోన్న ఈపీఎఫ్ఓ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీల సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. దీంతో ఏడు కోట్లకు పైగా ఉన్న పీఎఫ్ ఖాతాదారులకు ప్రయోజనం కలగనుంది. ఈపీఎఫ్ఓ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పీఎఫ్ పాక్షిక ఉపసంహరణకు సంబంధించి 13 సంక్లిష్టమైన రూల్స్‌ను ఒకే నిబంధనగా క్రమబద్ధీకరించింది సీబీటీ. మూడు రకాలుగా విభజించింది. అందులో ముఖ్యమైన అవసరాలు (అనారోగ్యం, విద్య, వివాహం), గృహ అవసరాలు, ప్రత్యేక పరిస్థితులుగా వర్గీకరించింది. అలాగే పీఎఫ్ విత్ డ్రా పరిమితులను సైతం పెంచింది. పిల్లల చదువుల కోసం 10 సార్లు తీసుకోవచ్చు. అలాగే వివాహం విషయంలో 5 సార్లు వరకు పార్శియల్ విత్ డ్రాకుఅవకాశం కల్పిస్తోంది. ప్రస్తుత రూల్స్ ప్రకారం అయితే ఈ రెండు అవసరాలకు 3 సార్ల వరకే లిమిట్ ఉంటుంది. మరో కీలక నిర్ణయం తీసుకుంది. అన్ని రకాల పాక్షిక ఉపసంహరణలకు పీఎఫ్ ఖాతాదారుల కనీస సర్వీసును ఏడాదికి (12 నెలలకు) తగ్గించింది. గతంలో ప్రత్యేక పరిస్థితులు ఆప్షన్ కింద పార్శియల్ పీఎఫ్ విత్ డ్రాకు నిరుద్యోగం, పకృతి విపత్తులు, కంపెనీల మూసివేత వంటి కారణాలు మాత్రమే చూపాల్సి ఉండేది. కానీ ఇప్పుడు ఎలాంటి కారణాలు చెప్పాల్సిన అవసరం లేదు. కారణాలు లేకుండానే దరఖాస్తు చేసుకుని పీఎఫ్ విత్ డ్రా చేసుకోవచ్చు. అలాగే పీఎఫ్ అకౌట్లో జమ చేసే మొత్తంలో 25 శాతాన్ని కనీస బ్యాలెన్స్‌గా ఉంచేలా రూల్ తీసుకొచ్చారు. తద్వారా ఈపీఎఫ్ఓ అందించే అధిక వడ్డీ (ప్రస్తుతం 8.25 శాతం) ద్వారా పెద్ద మొత్తంలో పదవీ విరమణ ప్రయోజనాలు పొందేందుకు దోహదపడుతుంది.

# స్పోర్ట్స్

# విండీస్‌పై రెండో టెస్టులో విజయం.. సిరీస్ క్లీన్‌స్వీప్ చేసిన భారత్




**ఢిల్లీ:** వెస్టిండీస్‌తో జరిగిన రెండో టెస్టులో భారత్ ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. దీంతో రెండు టెస్టుల సిరీస్‌ను 2-0తో క్లీన్‌స్వీప్ చేసింది. 121 పరుగుల లక్ష్యఛేదనలో 63/1తో ఆఖరి రోజు ఆటను ప్రారంభించిన టీమ్‌ఇండియా మరో రెండు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. కేఎల్ రాహుల్ (58లిబీ 108 బంతుల్లో.. ఓవర్‌నైట్ స్కోరు 25) హాఫ్ సెంచరీతో మెరిశాడు. సాయి సుదర్శన్ (39బీ 76 బంతుల్లో) ఓవర్‌నైట్ స్కోరుకు మరో 9 పరుగులు జోడించి ఔటయ్యాడు. స్లిప్‌లో షై హెూప్ స్టన్నింగ్ క్యాచ్ (రోస్టన్ ఛేజ్ బౌలింగ్) అందుకోవడంతో సుదర్శన్ వెనుదిరిగాడు. శుభ్‌మన్ గిల్ (13బీ 15 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్) కూడా ఛేజ్ బౌలింగ్‌లోనే గ్రీవ్స్‌కు చిక్కాడు. ధ్రువ్ జురెల్ (6లి) నాటౌట్‌గా నిలిచాడు. యశస్వి జైస్వాల్ (8)ని వారికన్ నాలుగో రోజే ఔట్ చేసిన సంగతి తెలిసిందే. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 518/5 వద్ద డిక్లేర్ చేసింది. యశస్వి జైస్వాల్ (175), శుభ్‌మన్ గిల్ (129లి), ధ్రువ్ జురెల్ (44), నితీశ్ రెడ్డి (43) అదరగొట్టారు. కుల్‌దీప్ యాదవ్ (5/82), జడేజా (3/46) విజృంభించడంతో ఫస్ట్ ఇన్నింగ్స్‌లో విండీస్ 248 పరుగులకే కుప్పకూలి 270 పరుగుల లోటుతో ఫాలో ఆన్‌లో పడింది. రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం కరేబియన్ జట్టు గొప్పగా పోరాడింది. కాంప్‌బెల్ (115), షై హెూప్ (103) సెంచరీలకు తోడు జస్టిన్ గ్రీవ్స్ (50లి), రోస్టన్ ఛేజ్ (40), జైడెన్ సీల్స్ (32) రాణించడంతో 390 పరుగులకు ఆలౌటైంది.

వెస్టిండీస్‌పై భారత్‌కు ఇది వరుసగా పదో టెస్టు సిరీస్ విజయం.

కుల్‌దీప్ యాదవ్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, రవీంద్ర జడేజా ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచారు.

## కెప్టెన్ టు కెప్టెన్.. హాఫ్ సెంచరీ తర్వాత వెనుదిరిగిన ఆటపట్టు



మహిళల వన్డే వరల్డ్ కప్‌లో రెండో విజయంపై కన్నేసిన శ్రీలంకకు కెప్టెన్ చమరి ఆటపట్టు (53) శుభారంభమిచ్చింది. విష్మీ గుణరత్నే(33 నాటౌట్)తో కలిసి న్యూజిలాండ్ బౌలర్లను దంచేసన ఆటపట్టు అర్ధ శతకంతో చెలరేగింది. ఆ తర్వాత గేర్ మార్చాలనుకున్న ఆమె వెనుదిరిగింది. కివీస్ కెప్టెన్ సోఫీ డెవినే ఓవర్లో సిక్సర్‌కు యత్నించి బౌండరీ వద్ద మ్యాడీ గ్రీన్ చేతికి చిక్కింది. దాంతో.. తొలి వికెట్ 101 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. గుణరత్నే జతగా హాసిన పెరీరా జట్టుకు భారీ స్కోర్ అందించే పనిలో ఉంది. 25 ఓవర్లకు శ్రీలంక స్కోర్.. 103-1. కొలంబోలోని ప్రేమదాస మైదానంలో టాస్ గెలిచి బ్యాటింగ్ తీసుకున్న శ్రీలంకకు అదిరే ఆరంభం లభించింది. న్యూజిలాండ్ బౌలర్లను దీటుగా ఎదుర్కొన్న చమరి ఆటపట్టు (53), విష్మీ గుణరత్నే(33 నాటౌట్)లు పవర్ ప్లేలో రన్స్ జోడించారు. ఆ తర్వాత కూడా వైట్‌ఫెర్న్స్ బౌలర్లను విసిగించిన ఈ ద్వయం జట్టు స్కోర్ వంద దాటించింది. డెవినే ఓవర్లోనే ఫోర్, ఆపై రెండు పరుగులతో వన్డేల్లో 20వ డెవినే ఓవర్లోనే ఫోర్, ఆపై రెండు పరుగులతో వన్డేల్లో 20వ డెవినే ఓవర్లోనే ఫోర్, ఆపై రెండు పరుగులతో వన్డేల్లో 20వ హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న ఆటపట్టు ఆ తర్వాతి ఓవర్లో వెనుదిరిగింది. సోఫీ డెవినే బౌలింగ్‌లో ఆఫ్‌సైడ్ పెద్ద షాట్ ఆడిన ఆటపట్టు.. బౌండరీ లైన్ వద్ద గ్రీన్ చేతికి దొరికింది. దాంతో.. వికెట్ కోసం నిరీక్షిస్తున్న కివీస్‌కు తొలి వికెట్ లభించింది.

## దేశీయ క్రికెట్ మహా సంగ్రామం ప్రారంభం




అక్టోబర్ 15 దేశీయ క్రికెట్ మహా సంగ్రామం రంజీ ట్రోఫీ 2025-26 ప్రారంభం కానుంది. ఈ టోర్నీకి ఇది 91వ ఎడిషన్. ఇందులో మొత్తం 38 జట్లు పోటీపడనున్నాయి. 28 రాష్ట్రాలకు చెందిన జట్లు (కొన్ని రాష్ట్రాలకు సంబంధించి రెండుకు మించి జట్లు ఉన్నాయి), 4 కేంద్ర పాలిత ప్రాంతాల జట్లు, అలాగే సర్వీసెస్, రైల్వేస్ జట్లు పాల్గొంటున్నాయి. గత సీజన్‌లో విదర్భ విజేతగా, కేరళ రన్నరప్‌గా నిలిచాయి. తొలి మ్యాచ్‌లో ఉత్తర్‌ప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ జట్లు తలపడనున్నాయి. రేపు మొత్తం 16 మ్యాచ్‌లు ప్రారంభమవుతాయి. ఈ టోర్నీ కోసం? దాదాపుగా అన్ని జట్లు తమ ఆటగాళ్లను ప్రకటించాయి. ఈసారి టోర్నీకి చాలామంది టీమిండియా స్టార్లు అందుబాటులో ఉన్నారు. రంజీ ట్రోఫీ 2025-26లో ఆడనున్న కీలక ఆటగాళ్లు..

ముంబై- శార్దూల్ ఠాకూర్, అజింక్య రహానే, ఆయుశ్ మాత్రే, శివమ్ దూబే, సర్ఫరాజ్ ఖాన్
కేరళ- సంజూ శాంసన్
కర్ణాటక- మయాంక్ అగర్వాల్, కరుణ్ నాయర్
జార?ండ్- ఇషాన్ కిషన్
హైదరాబాద్- తిలక్ వర్మ
బీహార్- వైభవ్ సూర్యవంశీ
బెంగాల్- మహ్మద్ షమీ
ఉత్తరప్రదేశ్- రింకూ సింగ్
అస్సాం- రియాన్ పరాగ్

కాగా, రంజీ ట్రోఫీలో అత్యధిక టైటిళ్లు ముంబై గెలుచుకుంది. ఆ జట్టు ఇప్పటివరకు 42 సార్లు ఛాంపియన్‌గా నిలిచింది. ముంబై తర్వాత కర్ణాటక/మైసూర్ అత్యధికంగా 8 టైటిళ్లు సాధించింది. ఆతర్వాతి స్థానాల్లో ఢిల్లీ (7), మధ్యప్రదేశ్/హెూల్కర్ (5), బరోడా (5), సౌరాష్ట్ర (2), విదర్భ (2), బెంగాల్ (2), తమిళనాడు/మద్రాస్ (2), రాజస్తాన్ (2) జట్లు ఉన్నాయి.



# లిటిల్ హార్ట్స్ మౌళికి భారీ రెమ్యునరేషన్‌తో మైత్రీ సినిమా!

లిటిల్ హార్ట్స్ సినిమాతో నటుడు మౌళి భారీ క్రేజ్ తెచ్చుకున్నాడు. గతేడాదిలో 'హ్యాష్‌ట్యాగ్ 90%o%' అనే వెబ్ సిరీస్‌తో యూత్‌కు బాగా దగ్గరైన మౌళి తన టైమింగ్ డైలాగ్స్‌తో గుర్తింపు సంపాదించాడు. హీరోగా తొలి సినిమా 'లిటిల్ హార్ట్స్'తో బాక్సాఫీస? వద్ద కాసుల వర్షం కురిపించాడు. ఇప్పుడు పెద్ద నిర్మాతలు కూడా తనతో ఒక సినిమా చేద్దాం అనుకునే రేంజ్‌కు చేరుకున్నాడు. కొత్త దర్శకులు కూడా ఇప్పటికే స్టోరీ చెప్పేందుకు రెడీ అవుతున్నారు. ఈ క్రమంలోనే ఒక భారీ నిర్మాణ సంస్థ నుంచి మౌళికి బిగ్ ఆఫర్ వచ్చినట్లు వార్తలు వస్తున్నాయి. చిన్న సినిమాగా విడుదలైన లిటిల్ హార్ట్స్ బాక్సాఫీస్ వద్ద రూ. 40 కోట్లకు పైగానే కలెక్షన్స్ రాబట్టింది. ఓటీటీలో కూడా ఈ చిత్రం దూసుకుపోతుంది. దీంతో అతని మార్కెట్ కూడా పెరిగింది. ఇప్పుడు మౌళికి ఏకంగా మైత్రీ మూవీ మేకర్స్ నుంచి సినిమా ఆఫర్ ఇవ్వడమే కాకుండా అడ్వాన్స? కూడా ఇచ్చేశారని తెలుస్తోంది. ఏకంగా రూ. కోటి రెమ్యునరేషన్ కూడా వారు ఇస్తామని చెప్పినట్లు సమాచారం. కేవలం రెండో సినిమాకే ఈ రేంజ్ రెమ్యునరేషన్ ఇస్తామని చెప్పడం పెద్ద విషయమేనని చెప్పాలి. ఒక సినిమా హిట్ అయినప్పటికీ మరో ఛాన్స్ రావడం కష్టంగా ఉన్న ఈరోజుల్లో ఒక పెద్ద నిర్మాణ సంస్థ తన వద్దకే వచ్చి ఇలా ఆఫర్ ఇవ్వడం అంటే సాధారణ విషయం కాదు. దీనంతటికీ కారణం మౌళికి యూత్‌తో బాగా కనెక్ట్ ఉంది. సోషల్‌మీడియాలో భారీ ఇమేజ్ ఉంది. అందుకే తనకు మైత్రీ మూవీస్ సినిమా అవకాశం ఇచ్చినట్లు టాక్. ఈ సినిమా గురించి మరిన్ని వివరాలు త్వరలో రావచ్చు.




# డిఫరెంట్ లుక్‌లో శ్రీలీల.. పోస్ట్ వైరల్

యంగ్ సెన్సేషన్ శ్రీలీల.. ఈ ఏడాది 'రాబిన్‌హుడ్', 'జూనియర్' సినిమాలతో వచ్చింది. కానీ ఈ రెండు బాక్సాఫీస్ దగ్గర ఫెయిలయ్యాయి. ఈనెల 31న 'మాస్ జాతర' మూవీతో రానుంది. దీనిపై పెద్దగా అంచనాలైతే లేవు. ఇవి కాకుండా తెలుగు, తమిళ, హిందీలో తలో చిత్రం చేస్తోంది. ఇప్పుడు ఇన్ స్టాలో కొత్తగా ఓ ఫొటో పోస్ట్ చేసింది. ఇప్పుడిది ఏంటా అనే క్వశ్చన్ మార్క్‌గా మారింది. 'ఏజెంట్ మిర్చి'గా శ్రీలీల.. అక్టోబరు 19న ప్రకటన రానుందని చెబుతూ ఓ ఫొటోని ఇన్ స్టాలో పోస్ట్ చేసింది. ఇందులో గ్లామరస్‌గా రఫ్ అండ్ టఫ్ లుక్‌లో కనిపించింది. క్యాప్షన్ చూస్తుంటే ఇదేదో హిందీ ప్రాజెక్టులా అనిపిస్తుంది. అయితే అది సినిమానా లేదా వెబ్ సిరీస్ అనేది క్లారిటీ రావాల్సి ఉంది. ఇవేం కాకుండా యాడ్ లాంటిది అయినా ఆశ్చర్యపోనక్కర్లేదు.ఇకపోతే శ్రీలీల ప్రస్తుతం పవన్ కల్యాణ్ 'ఉస్తాద్ భగత్ సింగ్', శివకార్తికేయన్ 'పరాశక్తి', కార్తిక్ ఆర్యన్‌తో ఓ రొమాంటిక్ సినిమా చేస్తోంది. ఇండస్ట్రీలో ఈ బ్యూటీ నిలబడాలంటే ఇవి కచ్చితంగా హిట్ కావాల్సిన పరిస్థితి. ఎందుకంటే హీరోయిన్‌గా కెరీర్ మొదలుపెట్టిన వరస చిత్రాల్లో నటించింది. కాకపోతే 'ధమాకా', 'భగవంత్ కేసరి'తో పాటు 'పుష్ప 2'లో ఐటమ్ సాంగ్ తప్పితే మిగతావి ఏవి ఉపయోగపడలేదు. ఇప్పుడు చేస్తున్న మూవీస్‌పై కాస్త బజ్ ఉంది. మరి శ్రీలీల లక్ ఏమవుతుందో చూడాలి?

## థామాలో రష్మిక-మలైకా స్పెషల్ డ్యాన్స్.. 'పాయిజన్ బేబీ' వీడియో చూశారా.!

బాలీవుడ్‌లో హారర్-కామెడీ స్త్రీ యూనివర్స్ నుంచి మరో బ్లాక్‌బస్టర్ సిద్ధమవుతోంది. మడాక్ ఫిల్మ్స్ బ్యానర్‌పై ఆయుష్మాన్ ఖురానా, రష్మిక మందన్నా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'థామా'. ఈ చిత్రం దీపావళి కానుకగా అక్టోబరు 21న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా ప్రమోషన్స్‌లో భాగంగా సినిమా నుంచి 'పాయిజన్ బేబీ' అంటూ సాగే స్పెషల్ వీడియోను విడుదల చేశారు. ఈ సాంగ్‌లో రష్మిక మందన్నా, మలైకా అరోరా తమ డ్యాన్స్‌తో అభిమానులకు పిచ్చెక్కిస్తున్నారు. ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వంలో రూపొందిన ఈ హారర్-కామెడీ, మడాక్ యూనివర్స్‌లోని ఐదో చిత్రం ('స్త్రీ', 'భేదియా', 'ముంజ్యా', 'స్త్రీ 2' తర్వాత థామా).




# నేను భయపడ్డా కానీ ఊహించినంత ఏం జరుగలేదు.. పెళ్లిపై కీర్తిసురేశ్



మహానటి సినిమాతో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది కీర్తిసురేశ్. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో స్టార్ హీరోలతో సినిమాలు చేస్తూ వన్ ఆఫ్ ది లీడింగ్ హీరోయిన్‌గా కొనసాగుతోంది. సుదీర్ఘ కాలంగా రిలేషన్‌షిప్‌లో ఉన్న కీర్తిసురేశ్, ఆంటోనీ థట్టిల్ ఫైనల్‌గా 2024లో వివాహబంధంతో ఒక్కటయ్యారు. తన కాలేజీ రోజుల్లో లవ్ స్టోరీ గురించి చెబుతూ తాము పెళ్లి చేసుకోవడానికి 15 ఏళ్ల వెయిట్ చేశామంది. జగపతిబాబు టాక్ షో జయమ్ము నిశ్చయమ్మురా టాక్ షోలో ఆసక్తికర విషయాన్ని షేర్ చేసుకుంది కీర్తిసురేశ్.కీర్తిసురేశ్, ఆంటోనీ రిలేషన్‌షిప్ 2010లో మొదలైందట. ఈ విషయంపై కీర్తిసురేశ్ మాట్లాడుతూ.. తాను సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చేకంటే ముందు 2010 ఇద్దరి రిలేషన్‌షిప్ మొదలుపెట్టినట్టు చెప్పారు. నేను కాలేజీ పూర్తి చేసి నా కెరీర్‌పై ఫోకస్ పెట్టాలనుకున్నా. ఐదారేళ్లు లాంగ్ డిస్టేన్స్ రిలేషన్‌షిప్‌లో ఉన్నాం. అతను ఖతార్‌లో ఉంటే.. నేను చెన్నైలో ఉన్నా. అతడు ఇండియా వచ్చిన తర్వాత మేమిద్దరం సెటిల్ అవ్వడానికి టైం కావాల్సి వచ్చింది. తమ మధ్య మతపరమైన విబేధాల కారణంగా నా కుటుంబం మా ఇద్దరి పెళ్లిని ఒప్పుకోదేమోనని భయపడ్డా. ఇంట్లో మతం సమస్యగా మారొచ్చని అనుకున్నాం. నాలుగేళ్ల క్రితం నాన్నతో ఆంటోని గురించి మాట్లాడాను. ఆయన చాలా తేలికగా పని అయిపోయేలా చేశారు. నేను ఊహించనంతగా అసలేం జరుగలేదంది కీర్తిసురేశ్.




# సంక్రాంతికి రెడీ అవుతున్న 'మన శంకర వరప్రసాద్ గారు'

## 'మీసాల పిల్ల' ఫుల్ సాంగ్‌తో అంచనాలు పీక్స్‌లో!

మెగాస్టార్ చిరంజీవి హీరోగా, లేడీ సూపర్‌స్టార్ నయనతార హీరోయిన్‌గా నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రం కోసం మెగా ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ భారీ చిత్రంలో విక్టరీ వెంకటేష్ కీలక పాత్రలో కనిపించనున్నారు. 2026 సంక్రాంతి బరిలో సినిమాను విడుదల చేయాలని మేకర్స్ లక్ష్యంగా పెట్టుకున్నారు. షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా కొనసాగుతోంది. ఇటీవల దసరా సందర్భంగా విడుదలైన 'మీసాల పిల్ల' ఫస్ట్ సింగిల్ ప్రోమో మెగా అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంది. చిరంజీవి గ్రేస్, ఎనర్జీతో చేసిన స్టెప్పులు, భీమ్స్ సిసిరీలియో ఇచ్చిన బీట్ ఫ్యాన్స్‌ను ఫుల్ ఉత్సాహంలోకి తెచ్చాయి. ఇప్పుడు ఆ పాట ఫుల్ లిరికల్ వీడియో కోసం ఎదురుచూస్తున్న అభిమానుల కోసం ఫుల్ సాంగ్ విడుదల చేశారు. ఈ సాంగ్ శ్రోతలని ఎంతగానో ఆకట్టుకుంది. లిరిక్స్ చాలా క్యాచీగా ఉన్నాయి. ఉదిత్ నారాయణ చాలా రోజుల తర్వాత చిరు సినిమా కోసం వాయిస్ అందించారు. దీంతో సాంగ్‌పై హైప్ మరింత పెరిగింది. 'మీసాల పిల్ల' పాటకు భీమ్స్ సిసిరీలియో ఎనర్జిటిక్ మ్యూజిక్ అందించిన విషయం తెలిసిందే. చిరంజీవి స్టెప్పులు, అనిల్ మాస్ ట్రీట్మెంట్ కలిస్తే ఈ పాట సంక్రాంతి సెన్సేషన్ అవుతుందనే అంచనాలు పెంచేసింది. మొత్తానికి, 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమా నుంచి వస్తున్న ప్రతి అప్‌డేట్ మెగా అభిమానుల్లో కొత్త ఉత్సాహం నింపుతోంది. 'మీసాల పిల్ల' ఫుల్ సాంగ్ విడుదల కావడంతో మెగా ఫ్యాన్స్ సంబరాల్లో మునిగిపోయారు. కాగా, . గతంలో ఉదిత్ నారాయణ చిరంజీవి కోసం 'కైకలూరి కన్నేపిల్లా', 'రామ్మా చిలకమ్మా', 'వానా వానా', 'రాధే గోవింద' వంటి సూపర్‌హిట్ సాంగ్ పాడారు. చాలా రోజుల తర్వాత ఇప్పుడు మన శంకర వరప్రసాద్ గారు కోసం మీసాల పిల్ల పాట పాడి ఛార్ట్‌బస్టర్ చేశారు. ఈ పాట ఇంత సక్సెస్ కావడం పట్ల ఫ్యాన్స్ కూడా ఫుల్ ఖుషీ అవుతున్నారు

# 'కాంతార'కు అక్కడ మాత్రమే భారీ నష్టాలు

కన్నడ సినిమా కాంతార చాప్టర్ 1 ప్రపంచవ్యాప్తంగా భారీ కలెక్షన్స్‌తో దూసుకుపోతుంది. ఇప్పటికే రూ. 500 కోట్ల క్లబ్‌లో చేరిపోయిన ఈ చిత్రం కలెక్షన్ల జోరు మాత్రం తగ్గడం లేదు. సోమవారం కూడా సుమారు రూ. 20 కోట్లకు పైగానే రాబట్టినట్లు బాక్సాఫీస్ వర్గాలు చెబుతున్నాయి. 12 రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా రూ.675 కోట్ల గ్రాస్ మార్క్‌ను అందుకున్నట్లు ఇండస్ట్రీ వర్గాలు తెలుపుతున్నాయి. దీంతో బాహుబలి-1 ఫైనల్ కలెక్షన్స్ మార్క్‌ను కాంతార దాటేసింది. అయితే, కాంతారా చాప్టర్ 1 అమెరికాలో బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్లు రాబట్టినప్పటికీ గణనీయమైన నష్టాలను చవిచూసే ఛాన్స్ ఉంది. ఇప్పటివరకు, ఈ చిత్రం దాదాపు రూ. 4 మిలియన్ల డాలర్స్ (రూ. 36 కోట్లు) వసూలు చేసింది. అందుకు సంబంధించిన పోస్టర్‌ను కూడా తాజాగా మేకర్స్ షేర్ చేశారు. ఈ కలెక్షన్స్ నంబర్ పర్వాలేదనిపించినప్పటికీ బ్రేక్-ఈవెన్ మార్కుకు చాలా దూరంలో ఉంది. ఈ సినిమాను చాలా ఎక్కువ ధరకు అమెరికాలో కొనుగోలు చేశారని తెలుస్తోంది. ఈ మూవీ బ్రేక్ ఈవెన్ చేయడానికి దాదాపు రూ. 8 మిలియన్ల డాలర్స్ అవసరం అవుతుంది. ఆ మార్క్‌ను కాంతార అందుకోవడం దాదాపు అసాధ్యమనే చెప్పాలి. దీంతో అమెరికాలో కాంతార నష్టాలు మిగల్చడం తప్పదని సమాచారం. అయితే, తెలుగు, కన్నడ, తమిళ్, హిందీ బెల్ట్‌లో మాత్రం భారీ లాభాల దిశగా కాంతార దూసుకుపోతుంది. దీపావళి సందర్భంగా ఈ వారంలో మరో నాలుగు ప్రధాన సినిమాలు విడుదల కానున్నడంతో కాంతారా చాప్టర్ 1 కలెక్షన్స్ ప్రపంచవ్యాప్తంగా మరింత తగ్గే ఛాన్స్ ఉంది. ఏదేమైనా మరో మూడు రోజులు మాత్రమే కాంతార సందడి కనిపించనుంది. ఈ ఏడాదిలో ఛావా సినిమా రూ. 800 కోట్ల కలెక్షన్స్‌తో టాప్ వన్‌లో ఉంది. ఇప్పుడు కాంతార కూడా ఆ మార్క్‌ను అందుకోవాలని చూస్తుంది. 2022లో విడుదలైన కాంతార చిత్రానికి ప్రీక్వెల్‌గా కాంతార చాప్టర్ 1 నిర్మించారు. రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో రుక్మిణి వసంత్, జయరామ్, గుల్షన్ దేవయ్య కీలక పాత్రల్లో నటించారు.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.